ప్రజా కలం Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 05-09- 2026 | సంపుటి: 17, సంచిక: 154, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



### హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం

**నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం**

**నారాయణపేట జిల్లా మద్దూరులో డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం**

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ప్రజాకలం) :
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో జరుగుతున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనులను, నారాయణపేట జిల్లా మద్దూరులో జరుగుతున్న డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో భాగంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజనీరింగ్, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్ కళాశాలలు, 430 పడకల ఆసుపత్రి, ఇతర భవనాల నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. తాను ఎడ్యుకేషనల్ హబ్‌కు వచ్చి 45 రోజులవుతోందని, కొన్ని నిర్మాణాల పనులు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గడువులోగా పనులు ఎలా పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. 2027 మార్చి నాటికి ఎడ్యుకేషనల్ హబ్‌లో అన్ని భవనాల నిర్మాణలు పూర్తయ్యేలా పనుల వేగం పెంచాలని స్పష్టం చేశారు. అలాగే, నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని, వాన నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాన్ని నిశితంగా పరిశీలించారు. ఫిజియోథెరపి భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం అక్కడున్న కార్మికులతో మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...



## మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి

### పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క

- మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిర మహిళాశక్తి పథకం అండ
- మహిళా సంఘాలకు అండగా ప్రభుత్వం.. వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు
- సత్తుపల్లిలో ఇందిర మహిళాశక్తి సదస్సు లో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

ఖమ్మం/ సత్తుపల్లి సెప్టెంబర్ 04(ప్రజా కలం న్యూస్)
మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులుగా మారాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉండాలని, తమకు నచ్చిన విధంగా జీవించే ఆర్థిక స్వేచ్ఛను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల ఎం.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన ఇందిర మహిళాశక్తి సదస్సులో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌లతో కలిసి పాల్గొన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## కుదరని సయోధ్య

### కృష్ణా జలాల పంపిణీపై ప్రతిష్ఠంభన

**శ్రీశైలంలో విద్యుదుత్పత్తిని నిలిపివేయాలని తెలంగాణకు కృష్ణా బోర్డు లేఖ**



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ప్రజాకలం) :
శ్రీశైలం జలాశయం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసి, నీటిని దిగువకు వదిలిపెట్టడంపై కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) అభ్యంతరం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 షెడ్యూల్-11లోని పేరా-2, 3ని నియమాలను పాటిస్తూ తక్షణమే జలవిద్యుత్ ఉత్పాదన నిలిపివేయాలని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యదర్శికి కృష్ణాబోర్డు శుక్రవారం లేఖ రాసింది. శ్రీశైలంలోని నీటి నిల్వను తాగునీటి అవసరాల కోసమే వాడుకోవడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. నీటి వినియోగం విషయంలో తాగునీటికి, సాగునీటికి మధ్య పోటీ ఏర్పడినప్పుడు తొలుత తాగునీటి అవసరాలే ముఖ్యం అని కృష్ణా బోర్డు పేర్కొంది.

తరువాయి 2వ పేజీలో...

## కొండా దారెటు?

### గులాబీ నా... కమలం మా.. కొండా దంపతుల తర్జనభర్జన

**కేసీఆర్ సురేఖ ప్రశంసలు - బీఆర్ఎస్‌లోకి.. అని చర్చ**

**కొండా దంపతులకు బీజేపీ ఆహ్వానం! - పార్టీ మారడంపై కొండా తర్జనభర్జన**

**సురేఖను బీఆర్ఎస్‌లోకి రానివ్వం - తెలంగాణ భవన్ గేటు కూడా తాకనివ్వం**

**కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డినీ తీసుకోం : మాజీమంత్రి జి.జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ప్రజాకలం) :
మంత్రి పదవి కోల్పోయిన అనంతరం కొండా సురేఖ, మురళీధర్‌రావు దంపతుల రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ మొదలైంది. మంత్రి పదవి పోయినా తాను కాంగ్రెస్‌లోనే ఉంటానని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని ప్రకటించిన సురేఖ.. కొన్ని గంటల్లోనే కేసీఆర్ మంచివారంటూ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. కొండా దంపతులు బీఆర్ఎస్‌లో చేరుతారనే ఊహాగానాలు మొదలయ్యాయి. గులాబీ పార్టీ కీలక నేతలు ఇప్పటికే కొండా దంపతులతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు బీజేపీ కూడా కొండా దంపతులకు ఆహ్వానం పలుకుతున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు ఇప్పటికిప్పుడు పార్టీ మారాలా, వేచి చూడాలా అన్నదానిపై కొండా దంపతులు తర్జనభర్జన పడుతున్నట్టు సమాచారం.

**ఆ వ్యాఖ్యల వెనుక మర్మమేమిటి?**

మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన తర్వాత ఓ మీడియా చానెల్‌లో మాట్లాడిన కొండా సురేఖ.. మాజీ సీఎం కేసీఆర్ చాలా మంచివారని, హుందాగా వ్యవహరిస్తారని.. తమను ఎప్పుడు ఒక్కమాట కూడా అనలేదని పేర్కొన్నారు. అంతేకాదు తాము అడిగిన వెంటనే కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. ఉన్నట్టుండి ఇలా సానుకూల వ్యాఖ్యలు చేయడం వెనుక మర్మమేమిటన్న చర్చ జరుగుతోంది. 2014లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీ నుంచి కొండా సురేఖ బీఆర్ఎస్‌లో చేరారు.



తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## రఘునాథపాలెం మండల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఎల్నినో దృష్ట్యా రైతులు తక్కువ కాలపరిమితి పంటలు సాగు చేయాలి**

**పామాయిల్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు**

**పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం**

**పుఠానితండా లో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



ఖమ్మం, సెప్టెంబర్ 04(ప్రజా కలం న్యూస్ )
రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వంఅన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం పుఠానితాండ గ్రామంలో పుఠానితాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తాండ వరకు రూ. 330.92 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కువ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచేయాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూరగాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతరపంటగా కూరగాయలు వేస్తే అదనంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి వివరించారు. మంచుకొండ ద్వారా నీటి విడుదల కు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

## నేపాల్ వరదల్లో 275 మంది భారతీయుల గల్లంతు

### 166 మంది సురక్షితం :విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



న్యూఢిల్లీ : నేపాల్‌లో ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదల్లో 275 మంది భారతీయులు ఇంకా గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం నేపాల్ ప్రభుత్వం, భారత విదేశాంగ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఇప్పటివరకు నేపాల్‌లో 166 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు ఆయన వెల్లడించారు. రక్షించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నామ ని చెప్పారు. అలాగే చైనా నుంచి 1,907 మంది భారతీయులు సురక్షితంగా నేపాల్‌కు చేరుకున్నారని తెలిపారు. టిబెట్‌లో భారతీయ ప్రయాణికులు ఎవరూ చిక్కుకోలేదని చైనా అధికారులు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**నేపాల్‌కు భారత్ సాయం**

వరదలతో తీవ్రంగా నష్టపోయిన నేపాల్‌కు భారత్ సహాయాన్ని కొనసాగిస్తోంది. నేపాల్ ప్రభుత్వం కోరిన మేరకు మరిన్ని ఫోరెన్సిక్ కిట్లు, బెయిలీ బ్రిడ్జిలు, ఇతర అవసరమైన సామగ్రిని పంపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జైస్వాల్ తెలిపారు. ఇప్పటివరకు ఏడు విమానాల ద్వారా సుమారు 95 టన్నుల సహాయక సామగ్రిని నేపాల్‌కు పంపినట్లు చెప్పారు. గురువారం కూడా 21 టన్నుల సహాయ సామగ్రితో రెండు భారతీయ విమానాలు కాఠ్మండుకు వెళ్లాయని తెలిపారు. సహాయక, రెస్క్యూ చర్యలకు మద్దతుగా భారత్ 54 మంది నిపుణులను కూడా నేపాల్‌కు పంపిందన్నారు. ఇందులో 30 మంది టన్నెల్ రెస్క్యూ నిపుణులు, 19 మంది ఫోరెన్సిక్ నిపుణులు, ఐదుగురు వైద్య సిబ్బంది ఉన్నారని తెలిపారు. వీరంతా నేపాల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సహాయక చర్యల్లో పాల్గొంటు న్నారని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

## ఫిబ్రవరి వరకు ఎల్‌నినో!

### భారత్‌పై తీవ్ర ప్రభావం

**కరువు, భారీ ఉష్ణోగ్రతలు**

**వరదలు కొనసాగే అవకాశం..**

**ప్రపంచ వాతావరణ సంస్థ**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితులు రాబోయే రోజుల్లో మరింత బలపడి, అత్యంత తీవ్రమైన స్థాయికి చేరే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) తెలిపింది. ఇది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనుందని పేర్కొంది. ఫలితంగా



వర్షాలు, ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపనుందని, కరువు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయని, వరదలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టే సాలో గురువారం ఓ నివేదికలో పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా, భారత వాతావరణ విభాగం(ఐఎండీ) సైతం ఎల్‌నినో 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుందని ఇప్పటికే పేర్కొంది. ప్రస్తుత నెలలో దీర్ఘకాలిక సగటులో 91 శాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంటుందని పేర్కొంది.

# నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాయి...

ఎన్నిరోజుల నుంచి ఇక్కడ ఎంత మంది పని చేస్తున్నారని ఆయన ఆరా తీయగా, వంద మంది పనిచేస్తున్నామని కార్మికులు చెప్పారు. సీఎం వెంట పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. అలాగే, కొడంగల్ నియోజకవర్గం మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన సీఎం.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఆ రోజుల్లో తన పిలుపు మేరకు భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు**

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చేతులమీదుగా శనివారం పురస్కారాలు అందుకోనున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం తొలిసారిగా కొడంగల్ వేదికగా జరగనుంది. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ప్రభుత్వాసుపత్రి, అతిథి గృహం, బాలికల పాఠశాల, స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి.. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో సీఎం పర్యటిస్తారు. నకిరేకల్‌లో రూ. 32కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తారు. నకిరేకల్ మండలం కడపర్తిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు, పబ్లిక్‌స్కూల్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజావికాస సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారు.

**నిధుల్లేవనే కారణంతో పనులు ఆగొద్దు: సీఎం**

మక్తల్ – నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల (ఎంఎన్‌కేఎల్ఐఎస్) ప్రాజెక్టు ఫేజ్–2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎంఎన్‌కేఎల్ఐఎ?స ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, ఫేజ్ 1, 2, 3 కలిపి సమాంతరంగా పనులు నిర్వహించాలని సూచించారు. నెల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని, నిధులు లేని కారణంగా పనులు ఆగిపోయాయనే మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. నిధులు ఎప్పటికప్పుడు విడుదలయ్యే విధంగా చూడాలని సీఎం ఆర్థిక శాఖ కార్యదర్శిని ఆదేశించారు. భూత్పూర్ రిజర్వాయర్ సామర్థ్యం పెంపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో 81 కిలోమీటర్ల రోడ్డు, సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు అభివృద్ధికి ప్రతిపాదించిన 4 వేల ఎకరాల భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అన్ని తండాలకు రహదారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# కొండా దారెటు?

మొదటి పేజీ తరువాయి...

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మంత్రి పదవి రాలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థుల రెండో జాబితాలోనూ తన పేరు ప్రకటించకపోవడంతో.. సురేఖ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా కాంగ్రెస్‌లో ఇబ్బందికర పరిస్థితులతో.. కొండా దంపతుల చూపు గులాబీ వైపు మళ్లిందనే చర్చ మొదలైంది. బీఆర్ఎస్‌లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో కొండా దంపతులతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. కానీ మంత్రిగా ఉన్న సమయంలో కొండా సురేఖ కేటీఆర్‌పై అనేక ఆరోపణలు చేశారు. దానిపై కోర్టులో కేసులు కూడా నడుస్తున్నాయి. ఈ క్రమంలో సురేఖ బీఆర్ఎస్‌లోకి రావడాన్ని కేటీఆర్ స్వాగతిస్తారా? అనే సందేహం వ్యక్తమవుతోంది

**గ్రేటర్ వరంగల్, గ్రాడ్యుయేట్ ఎన్నికలపై ప్రభావమెంత?**

త్వరలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఎన్నికలపై కొండా దంపతుల ప్రభావం ఎంతవరకు ఉంటుందనే కోణంలో ఆయా పార్టీలు అంచనాలు వేసుకుంటున్నాయి. గ్రేటర్ వరంగల్‌లో 66 డివిజన్లు ఉండగా.. అందులో 25 వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. అంతేకాదు గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో పోటీకి వీలుగా కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌లతో సంబంధం లేకుండా ప్రత్యేక టీమ్‌ను కొండా దంపతులు సిద్ధం చేసుకున్నారనే చర్చ ఉంది. ఇక తమ కుమార్తె కొండా సుస్మితను రాజకీయాల్లో క్రియాశీలకం చేయడానికి ఈ ఎన్నికలను వినియోగించుకోనున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. శుక్రవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కీలక నేతలతో కొండా దంపతులు చర్చలు జరిపినట్టు సమాచారం.

**కొండా సురేఖకు భద్రత కుదింపు**

కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో.. ఇప్పటి వరకు ఆమెకు మంత్రి హోదాలో ఇచ్చిన సౌకర్యాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటోంది. ఆమెకు ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని అధికారులు శుక్రవారం వెనక్కి తీసుకున్నారని.. హైదరాబాద్, హన్మకొండలోని ఆమె నివాసాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు రక్షణను తొలగించారని తెలిసింది. మంత్రి హోదాలో కేటాయించిన గన్‌మన్లను తగ్గించి, ఎమ్మెల్యే హోదాకు తగిన మేర కొనసాగిస్తున్నారని సమాచారం.

# కుదరని సయోధ్య

మొదటి పేజీ తరువాయి...

శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన చేస్తూ సాగర్‌లో అవసరాలు లేకున్నా నీటిని తరలిస్తున్నారని, తక్షణమే జలవిద్యుత్ ఉత్పాదనను అడ్డుకోవాలని కేంద్ర జలశక్తి శాఖకు ఇటీవలే, కృష్ణాబోర్డుకు శుక్రవారం ఏపీ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖ రాశారు. శ్రీశైలంలో నీటి మట్టం తగ్గిపోతున్నందున.. ఏపీ తాగునీటి అవసరాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నివేదించారు. ఏపీ లేఖపై కృష్ణాబోర్డు శరవేగంగా స్పందించి.. తెలంగాణకు అత్యవసరంగా లేఖ రాసింది. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని, దీనివల్ల ప్రస్తుత నీటి సంవత్సరంలో రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు లేవని పేర్కొంది. అంతంతమాత్రంగా ఉన్న నిల్వలను పొదుపుగా వాడుకోవడం అవసరమని, ఈ నిల్వలన్నీ తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

**కృష్ణా జలాల పంపిణీపై వచ్చే బోర్డు భేటీలో చర్చించాలని నిర్ణయం...** కృష్ణా బేసిన్‌లోని ఉమ్మడి జలాశయాల్లో నీటి పంపిణీపై ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కు చెందిన త్రిసభ్య కమిటీ రెండో సమావేశంలోనూ తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరలేదు. కృష్ణాబోర్డు మెంబర్ సెక్రటరీ సతీష్ కంభోజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ఈఎన్‌సీ(జనరల్) రమేశ్ బాబు, ఏపీ ఈఎన్‌సీ(ఇరిగేషన్) నర్సింహమూర్తి హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలకు పైగా సమావేశం జరగ్గా.. నీటి పంపిణీపై సయోధ్య కుదరకపోవడంతో ఈ అంశంపై సెప్టెంబరు మూడో వారంలో జరిగే బోర్డు సమావేశంలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ వాటర్ ఇయర్‌లో శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి 200 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం కేటాయించాలని తెలంగాణ పట్టుబట్టింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృష్ణా జలాలను 50:50 శాతం నిష్పత్తితో పంచాలని డిమాండ్ చేసింది. 66:34 నిష్పత్తికి అంగీకరించబోమని గత మూడేళ్లుగా వాదన వినిపిస్తున్నామని పేర్కొంది. 50:50 శాతం నిష్పత్తి ప్రకారం ఏపీకి ఇక 36.37 టీఎంసీలు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి జలాశయాల్లో నీటిని తాగునీటి అవసరాలకే కేటాయించాలని తెలంగాణ పట్టుబట్టింది. దీనిపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. సాగర్‌లో తాగునీటి అవసరాలు లేనప్పటికీ తెలంగాణ ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేసిందని పేర్కొంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వాటాకు లోబడి నీటిని తరలిస్తున్నామని, పరిమితికి మించి నీటిని తరలించడంలేదని తెలిపింది. ఏపీకి 512 టీఎంసీలు(66 శాతం) వాటా ఉందని తేల్చిచెప్పింది. కాగా, తుంగభద్ర రిజర్వాయర్‌లో పూడికతీత, నావలి రిజర్వాయర్, ఆర్డీఎస్‌పై మూడు రాష్ట్రాల అధికారులతో వేసిన ఉన్నతస్థాయి కమిటీకి అనుబంధంగా ఉప కమిటీని వేస్తూ తుంగభద్ర బోర్డు కార్యదర్శి బైరి శ్రీనివాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీకి చైర్మన్‌గా బోర్డు కార్యదర్శి బైరి శ్రీనివాస్ ఉంటారు. కమిటీలో ఏపీ నుంచి ఒంగోలు చీఫ్ ఇంజనీర్ కె.రమేశ్, కర్ణాటక నుంచి మాజీ చీఫ్ ఇంజనీర్ ఎస్.హెచ్ మంజప్ప, తెలంగాణ నుంచి వనపర్తి చీఫ్ ఇంజనీర్ మహమ్మద్ రహీముద్దీన్ ఉంటారు. కమిటీ కన్వీనర్/సభ్యకార్యదర్శిగా తుంగభద్ర బోర్డు ఎస్ఈ ఎస్.నారాయణ్ నాయక్ ఉంటారు.

## రఘునాథపాలెం మండల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అన్ని చర్యలు

మొదటి పేజీ తరువాయి...

బొగ్గువాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ. 100 కోట్ల వ్యయంతో పైప్‌లైన్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు అన్నారు. చెరువులు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోర్లకు నిరంతర నీటి సరఫరా అందుతుందని మంత్రి తెలిపారు.పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ నెల 10 న సమస్య ఉన్నవారు దరఖాస్తు చేయాలన్నారు.మండలంలోని పొలాల దారులు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ. 100 కోట్ల ప్రతిపాదనల్లో భాగంగా రూ. 75 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే దాదాపు 200 రోడ్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. నూతనంగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలానికి తహశీల్దార్ కార్యాలయం, ఇతర మండల స్థాయి కార్యాలయాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి అన్నారు.

గిరిజన విద్యార్థుల కోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పాఠశాలను త్వరలోనే ప్రారంభించనున్నారని మంత్రి తెలిపారు. ఇంటీగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జరుగుతున్నాయని, ఇందులో ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని అన్నారు. స్వామినారాయణ స్కూళ్లలో స్థానిక పేద పిల్లలకు 10% ఉచిత సీట్లు లభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పిల్లలను మంచిగా చదివించాలని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. నిరుపేదలు, గుడిసెలలో నివసించే వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత క్రమంలో 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవానికి అందేలా సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోందని, మంత్రుల చొరవతో పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల్లో పనిచేసిన అనుభవంతో పోలిస్తే, ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా, పారదర్శకంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వుకోవడానికి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా బోర్ వెల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పరిశీలించి, అనుమతులు ఇచ్చేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 న మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇర్రిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునా థపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతున్నారంటే ప్రభుత్వంపై వారికి ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని మంత్రి తెలిపారు.

మహిళలు తమకు నచ్చిన వ్యాపారాలను ప్రారంభించి, స్వయం ఉపాధి పొందుతూ కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఇందుకోసం మహిళా సంఘాలకు ఏపీఎంలు, డీఆర్డీఓ అధికారులు అవసరమైన సహకారం అందిస్తారని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి గత రెండున్నరేళ్లలో పంచాయతీరాజ్, మహిళా సంఘాల సంక్షేమం, తాగునీరు తదితర రంగాల్లో సుమారు రూ.300 కోట్ల వరకు నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పల్లె, గూడెం, తండా, వాడలో అవసరమైన సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళా సంఘాలు కేవలం పొదుపు, రుణాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోకి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళా ఆర్థిక పురోగతికి కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మేడారం జాతర సందర్భంగా మహిళా సంఘాలకు సుమారు రూ. 6 కోట్ల మేర రుణ సహాయం అందించగా, మహిళలు కేవలం 15 రోజుల్లోనే సుమారు రూ.9 కోట్ల వ్యాపారం చేసి లాభాలు ఆర్జించారని గుర్తుచేశారు.

సత్తుపల్లిలో కూడా టిఫిన్ సెంటర్లు, క్యాంటీన్లు, డెయిరీ, పౌల్ట్రీ, సోలార్, కుట్టు యూనిట్లు, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తుల ఆధారంగా వివిధ వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. స్థానికంగా లభించే ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి విక్రయిస్తే మహిళలకు మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, కలెక్టరేట్లు, ఇతర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మహిళా సంఘాలతో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో మహిళలు క్యాంటీన్ల ద్వారా నెలకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ బీమా సదుపాయం కల్పిస్తూ, రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో నిర్దిష్ట పరిమితి వరకు రుణాన్ని మాఫీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ప్రమాదవశాత్తు మహిళలు మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.10 లక్షల వరకు సహాయం అందిస్తున్నామని చెప్పారు.

**మహిళలకు ఆత్మగౌరవ భవనాలు**

మహిళా సంఘాల సమావేశాలు చెట్ల కింద లేదా ఇతరుల ఇళ్ల వద్ద నిర్వహించాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వీవో భవనాలను నిర్మిస్తోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక వీవో భవనాలు మంజూరు చేశామని, ఇంకా అవసరమైన భవనాలను కూడా మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లా సమాఖ్యల కోసం రూ. 5 నుంచి రూ.7 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మిస్తున్నామని, మహిళల శిక్షణ, సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలకు అవి ఉపయోగపడతాయని చెప్పారు.

**మహిళల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత**

మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులందరికీ చదువు నేర్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళలు విద్యావంతులై, తమ పిల్లలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని సూచించారు.

**ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు స్వేచ్ఛ**

మహిళలు అత్యవసర సమయాల్లో తమ పనుల కోసం ఎక్కడికైనా స్వేచ్ఛగా వెళ్లే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు మహిళలు సులభంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేర్లపై**

మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇల్లు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ ప్రయోజనాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని చెప్పారు.

అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని, మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చి సిబ్బందికి వేతనాలు పెంచామని, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంలతో పాటు అల్పాహారం, పోషకాహారం అందించే కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను తప్పనిసరిగా ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ అంగన్వాడీలను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు.

**స్థానిక వనరులను ఆదాయ వనరులుగా మార్చుకోవాలి**

గ్రామాల్లో లభించే సహజ వనరులు, అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ ఆహార పదార్థాలను మహిళలు వ్యాపారాలుగా మలచుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వు లడ్డూల వంటి స్థానిక ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, వాటిని పరిశుభ్రంగా, నాణ్యతతో తయారు చేసి మార్కెట్ చేస్తే మహిళలకు మంచి ఆదాయం లభిస్తుందని చెప్పారు.

మహిళలు ప్రతి నెలా రూ.10 వేల నుంచి ప్రారంభించి లక్షలు, చివరకు కోట్లు సంపాదించే స్థాయికి ఎదగాలన్న పట్టుదలతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిస్తున్న పథకాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. చిన్న స్థాయిలో కుట్టు మిషన్‌తో ప్రారంభించిన మహిళలు నేడు పెద్ద కంపెనీలు నిర్వహించే స్థాయికి ఎదుగుతున్నారని అన్నారు.

ఇందిర మహిళాశక్తి కార్యక్రమం కింద మహిళలకు వివిధ రంగాల్లో ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం కావడం విశేషమని, దాని ద్వారా నెలకు సుమారు రూ. 2.50 లక్షల వరకు ఆదాయం లభించే అవకాశం ఉందని చెప్పారు. చిన్న స్థాయి వ్యాపారం నుంచి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు మహిళలను భాగస్వామ్యం చేస్తూ ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, బీమా తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రుణం తీసుకున్న సభ్యురాలు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులపై రుణభారం పడకుండా లోన్ ఇన్సూరెన్స్, లోన్ వేవర్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

మహిళలు ఒకే రంగంకు పరిమితం కాకుండా వివిధ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోకి అడుగుపెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ఐక్యతతో ముందుకు సాగుతూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, గతంలో మహిళా సంఘాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, రుణాలపై అధిక వడ్డీ భారంతో చాలామంది సభ్యులు సంఘాల నుంచి వైదొలిగిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల కోసం ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరిస్తున్నామని చెప్పారు.సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తగా సుమారు 470 మహిళా సంఘాలు ఏర్పడటం మహిళల్లో పెరుగుతున్న చైతన్యానికి నిదర్శనమన్నారు. మహిళా సంఘాలకు వారి అర్హతను బట్టి పెద్ద మొత్తంలో రుణాలు అందిస్తున్నామని, ఈ రుణాలపై మహిళలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తోందని తెలిపారు. రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వం భరిస్తోందన్నారు.

మహిళల కోసం ప్రమాద బీమా, లోన్ బీమా వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, లోన్ బీమా కింద ఇప్పటికే సుమారు 870 మంది సభ్యులకు ప్రయోజనం అందించామని ఎమ్మెల్యే తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వ్యాపార అవకాశాలు, సోలార్ యూనిట్లు, ఇతర ఉపాధి కార్యక్రమాలు మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహ్మాన్ బేగం, కల్లూరు ఏసీపీ వసుంధర, సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ లో అంగరంగ వైభవంగా

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– ఆకట్టుకున్న ఒగ్గు డోలు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు**

**– వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్,ధర్మారావు,బిజెపి రాష్ట్ర నాయకురాలు రావు పద్మ**

హనుమకొండ సెప్టెంబర్ 4 ప్రజా కలం ప్రతినిధి

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ముందుగా రామ్ నగర్ నుంచి అంబేద్కర్ సెంటర్,అశోక సెంటర్,బస్టాండ్ మీదుగా కాళోజి కళాక్షేత్రం వరకు శ్రీకృష్ణుడి రథయాత్ర నిర్వహించారు. భారీ రథయాత్రను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఒగ్గు డోలు కళాకారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ప్రముఖ గాయకులు మల్లిక్ తేజ,కోమల టీమ్ ఆటా పాట ఉత్తేజపరిచాయి. కళాక్షేత్రం ఆవరణ గొల్లకురుమలు, శ్రీకృష్ణుడి భక్తులతో కిక్కిరిసిపోయింది. వేడుకలకు బీఆర్ఎస్ శాసన మండలి ప్రతిపక్ష నేత మదుసుదానాచారి,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,మార్తినేని ధర్మారావు,ఢిల్లీకి చెందిన యాదవ సంఘం నేతలు డాక్టర్ అజిత్ యాదవ్,శైలజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..తాను కాళోజీ కళా క్షేత్రంలో చూసిన అతి పెద్ద కార్యక్రమం ఇదేనన్నారు.సుందర్ రాజ్ యాదవ్ కోరినట్లు కృష్ణ మందిరం,యాదవ హాస్టల్ నిర్మాణం కోసం హన్మకొండ పరిధిలో ఎకరం భూమికి తక్కువ కాకుండ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గొల్లకురుమలు నిర్వహించే కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం,అందరినీ ఒక వేదిక మీదికి





తీసుకురావడం అభినందనీయమన్నారు.యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.... గత నాలుగేళ్లుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు యాదవులు ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ వెల్ఫేర్ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు,పెద్ద సంఖ్యలో గొల్ల, కురుములు పాల్గొన్నారు.

## బ్రిడ్జిని సందర్శించిన జువ్వాడి నరసింహారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రూ.6 కోట్లతో నిర్మితమైన కొండ్రికల్లా బ్రిడ్జిని శుక్రవారం సందర్శించారు. 30 ఏళ్లుగా బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల సమస్య పరిష్కారం కావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ కుల సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆకుల లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగిటి రాజేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజాకలం)

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం మెట్పల్లి పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రాంతాలను గంగాజలంతో శుద్ధి చేయడం దళితుల పట్ల వివక్షకు నిదర్శనమని అన్నారు. ఈ ఘటనను ప్రశ్నించిన రాహుల్ గాంధీపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రశ్నించే నాయకులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య గొంతుకను అణచివేయడమేనని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మండల అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్‌లో మెట్ పల్లి విద్యార్థుల ప్రతిభ



జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 4(ప్రజా కలం): జగిత్యాల పట్టణంలో పునకోసి షోటోకన్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో మెట్ పల్లి పట్టణంలోని రాజ్‌కుమార్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న 18 మంది విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రటరీ, చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఎగ్జామినర్ ఆరుముళ్ల పవన్ విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణతో బాలబాలికలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని తెలిపారు. కరాటే ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు మంచి జీవన విధానాన్ని అలవర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాజ్‌కుమార్, జగన్, మహోదయ, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పట్టపగలే చోరీ

### -రూ.40 వేల చిట్టి డబ్బులు అపహరణ

పెద్దపల్లి,సెప్టెంబర్ 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు.బండారి కుంట ప్రాంతంలోని గురువారం చంద్రగిరి సురేష్ ఇంటిని గుర్తుతెలియని దుండగులు లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు. ఇంటి ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించిన దుండగులు, ఇంటి తాళం పగలగొట్టి గదుల్లోకి చొరబడ్డారు.అనంతరం ఇంట్లో ఉన్న సుమారు రూ.40 వేల చిట్టి డబ్బులను ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన బాధితులు పోలీసులకు సమాచారం అందించగా,పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.చోరీ జరిగిన తీరును పరిశీలించిన పోలీసులు వివరాలను సేకరించి దుండగుల ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. పట్టణంలో పట్టపగలే చోరీ జరగడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.



# కృష్ణుని బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

### గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

### గాయత్రి విద్యానికేతన్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 04 (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా వేడుకలను నిర్వహించడం అభినందనీయమని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం వేడుకలను వైభవంగా నిర్వహించారు.పాఠశాలకు చెందిన 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు.గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు.శ్రీకృష్ణుని జీవితం,బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ధర్మం,సత్యం,కర్తవ్యనిష్ఠ వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని ఆయన సూచించారు.అనంతరం కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టత,కృష్ణ తత్వం, ఆయన బోధించిన ధర్మం,సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను వివరించారు.ఈ సందర్భంగా 6వ,7వ,2వ తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.1వ తరగతి విద్యార్థి డి.సాయి శ్రీమాన్ జగన్నాథ స్వామి వేషధారణలో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాడు.



విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలతో పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక,సాంస్కృతిక వాతావరణం నెలకొంది. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఆద్యంతం సందడిగా కొనసాగాయి.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి,సంప్రదాయాలు,శ్రీకృష్ణుని జీవితం,బోధనలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

## అంబేద్కర్ సిద్ధాంతాల పేరిట దందాలు చేస్తే ఊరుకోం

### - అంబేద్కర్ భవనం పేరుతో రూ.30 లక్షల వసూళ్లు

### - మహనీయులు ఆశయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం



పెద్దపల్లి:సెప్టెంబర్ 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రూ.5 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరైతే,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం పేరును అడ్డుపెట్టుకొని బొంకూరి మధు అనే వ్యక్తి స్థానిక మార్వాడీ వ్యాపారి ఆనంద్ లావోటీ నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి ఆ స్థలాన్ని అక్రమంగా లీజుకు ఇచ్చారని మహనీయులు ఆశయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం తీవ్ర స్థాయిలో ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొంకూరి కైలాసం మాట్లాడుతూ గతంలో ఈ అక్రమంపై పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విచారణలో,తాను తీసుకున్న డబ్బులను ఐదు రోజుల్లో తిరిగి చెల్లిస్తానని మధు స్వయంగా ఒప్పుకున్నప్పటికీ,ఆ తర్వాత మాట మార్చి పోలీసు కమిషనర్ కు, సీఐలతో పాటు తమపైనే లాయర్ నోటీసులు పంపించడం ఆయన బరితెగింపునకు నిదర్శనమని మండిపడ్డారు.మరోవైపు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లింగమల్ల శంకరయ్య ఒక సొసైటీని ఏర్పాటు చేసి తోటి ఉపాధ్యాయుల నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని,చందాలు ఇవ్వడానికి నిరాకరించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.అంబేద్కర్ సిద్ధాంతాలకు, సంఘాల ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ,పలువురు ఉన్నతాధికారులపై నిందలు వేస్తూ,పలు కార్యక్రమాల పేరిట ప్రజల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.350 వసూలు చేస్తున్న ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ మొత్తం భూ అక్రమాలపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని, లీజు పేరిట కాజేసిన రూ. 30 లక్షలను రికవరీ చేసి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో సెప్టెంబర్7 నుండి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలోమహనీయులు ఆశయసంఘం పట్టణ అధ్యక్షులు కండే కరుణాకర్,తేరి బాలకృష్ణ గుడివేల రవి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటా-వార్పు

### కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే - నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల



ధర్మారం, సెప్టెంబర్ 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధర్మపురి నియోజ కవర్గం ధర్మారం మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో శుక్రవారం రోజును వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ?ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వర్గాని కి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని మాజీ మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కొప్పుల మండిపడ్డారు. తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500 భృతి, విద్యార్థినులకు ఉచిత స్కూటీల పంపిణీ వంటి కీలక హామీలను పక్కన బెట్టి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సంక్షేమ పథకాల నిలిపివేత కేసీఆర్ హయాం లో ఎంతో ఆదరణ పొందిన బీసీ బంధు, ఎస్సీ బంధు, కేసీఆర్ కిట్, పెన్షన్ల పెంపు వంటి ప్రజాకర్షక పథకాలను నిలిపివేసి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని కొప్పుల విమర్శించారు. ?1000 రోజుల పాలన లో అభివృద్ధి శూన్యమని కేవలం ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ నాయకులు క్షేత్ర స్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కొప్పుల ఆరోపించారు. ప్రతి నెలా మహిళలకు 2,500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని మూడేళ్ల కాలానికి సంబంధించి ప్రతి మహిళ కు సుమారు 82,500 వరకు బాకీ పడ్డారని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. వృద్ధులకు పింఛన్ 4,000 రూపాయలు ఇస్తామని ఆశ చూపి మోసం చేశారని గతంలో కేసీఆర్ ప్రభుత్వం పింఛన్ల ను ఎంతగానో పెంచిందని కొప్పుల గుర్తుచేశారు. ?కేసీఆర్ హయాం లో రైతు బంధు, ఉచిత విద్యుత్, సాగునీరు, 94,000 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ లో వరి ధాన్యం ఉత్పత్తి పెరిగిందని సమర్థించారు. ప్రస్తుత ప్రభుత్వం లో యూరియా కొరత, నీటి ఎద్దడి సమస్యలు వచ్చా యని మాజీ మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ హయాం లో ఒక్కో విద్యార్థి పై సంవత్సరానికి 1.20 లక్షల వరకు వెచ్చించి అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్య అందించేలా గురుకుల వ్యవస్థను బలోపేతం చేసినట్లు కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో సరైన పర్య వేక్షణ లేక పాఠశాల ల్లో మౌలిక వసతులు క్షీణించాయని అడ్మిషన్లు తగ్గిపోయి వేలాది బడులు మూతపడే పరిస్థితికి వచ్చాయని మాజీ మంత్రి కొప్పుల ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం లో దివ్యాంగులకు పింఛన్ 4,016 వరకు పెంచగా ప్రస్తుత ప్రభుత్వం దివ్యాంగులకు సంబంధించి న సంక్షేమ పథకాలను పక్కన పెట్టిందని కొప్పుల విమర్శించారు. గతంలో బొమ్మరెడ్డిపల్లి ఎక్స్టెన్షన్ కెనాల్ కోసం 19 కోట్లు మంజూరు చేసి మూడు గ్రామాలకు ( పత్తిపాక, కొత్తపల్లి, బొమ్మరెడ్డిపల్లి ) నీటి సౌకర్యం కల్పించే పనులు చేపట్టామని ఈ ప్రభుత్వం ఆ పనులను పక్కన పడేసిందని ఈశ్వర్ ప్రశ్నించారు. ?ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పనులను పక్కన పడేసి స్థానిక ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ప్రశ్నించారు ?ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబి స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తన హామీలను నెరవేర్చే వరకు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు.

## నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

### - ఒక్క వాహనంపై 153 చలానాలు..

### - 31 చలానాలు చెల్లించిన వాహనదారుడు

### - ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్

పెద్దపల్లి,సెప్టెంబర్ 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)



పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ద్విచక్ర వాహనదారుడిని ఆపి వాహనాన్ని పరిశీలించగా,అతని వాహనంపై 153 చలానాలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్ వాహనదారుడికి కౌన్సిలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకతను వివరించారు.పోలీసుల సూచనలతో సదరు వాహనదారుడు స్వచ్ఛందంగా 31 చలానాలను చెల్లించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారా చలానాలు పడకుండా చూసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల నుంచి తమను తాము రక్షించుకోవచ్చని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు.వాహనదారులు తమ వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలానాలను పరిశీలించి,వాటిని సకాలంలో చెల్లించాలని, ఇకపై ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్04 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామ శివారులో గల వాగు నుండి ఇసుకను దొంగిలించి అక్రమంగా రవాణాచేస్తున్నటువంటి టిప్పర్ దాని డ్రైవర్ అయినా మనసుర్ అలీ వ్యక్తి అతని యజమాని అయిన రామ లచ్చక్క పేట గ్రామానికి చెందిన పాలెపు రాజగంగారం ఇసుకను అక్రమంగా రామలచ్చక్క పేట గ్రామ శివారులోని వాగు నుండి దొంగలించి,అక్రమ రవాణా చేస్తున్న పై ఇసుకలోడుతో ఉన్న టిప్పర్ ని అమ్మక్కపేట గ్రామ శివారులో పట్టుకొని డబ్బా గ్రామ జిపిఓ కారంగుల శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ జి నవీన్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన మంత్రి అడ్లూరి



ఎండపల్లి, సెప్టెంబర్ 04 : (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని కొత్తపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ పేద నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన ఇందిరమ్మ ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మన్ గోల్ల తిరుపతి, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, సర్పంచులు జీ రెడ్డి మహేందర్ రెడ్డి, సంఘ రమేష్ యాదవ్, ప్రవీణ్, కోడిపెల్లి శ్రీనివాస్, తిరుపతి, శ్రావణ్ రెడ్డి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండలం నుండి నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

ఎండపల్లి, సెప్టెంబర్ 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు 2026-27 విద్యా సంవత్సరానికి గాను జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎండపల్లి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు. విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి, నాణ్యమైన విద్యాబోధన కు, వినూత్న బోధనా పద్ధ తుల అమలుకు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాధ్యాయుల ను జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపిక చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఎండపల్లి మండలం లో ఉత్తమ ఉపాధ్యాయులుగా కె జయ జి.హెచ్.ఎం. జెడ్పీ హెచ్ఎస్ గోడిసెలపేట, నాగం రమేష్, ఉపాధ్యా యులు ఎంపీపీఎస్ ఎండపల్లి, జోగం శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఎంపీ పీఎస్ ఉండేడ, ఆర్ మాలతి ఉపాధ్యాయులు ఎంపీపీఎస్ గుల్లకోట, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పై నలుగురు ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి తరఫున హృదయపూర్వక శుభాభి నందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరింతగా సేవలందించాల ని ఆకాంక్షించారు. వారి కృషి, అంకితభావం, సేవలు ఎండపల్లి మండల విద్యాశాఖకు గర్వకారణ మని మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ తెలిపారు.



ప్రజా కలం
శనివారం, సెప్టెంబర్ 5, 2026

## జెన్ జీ నిజంగా అన్ ఫిట్టా....

సమాజంలో ఉద్యోగం, వ్యాపారం చేయడం ఎంత ముఖ్యమో.. మనుషులతో సంబంధాలు నెలకొల్పడం అంతే ముఖ్యం. మనుషుల మధ్య కమ్యూనికేషన్ ఉంటేనే కెరీర్లో ఎదగడం లేదా వ్యాపారంలో రాణించడం జరుగుతుంది. అయితే కొన్ని నివేదికల ప్రకారం ప్రస్తుతం ఉన్న జెన్ జీ గా పిలిచే యువతలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా తక్కువగా ఉన్నాయని.. దీంతో ఇది వీరికి అడ్డంకిగా మారుతుందని ప్రముఖ సంస్థ లింక్డ్ ఇన్ తెలిపింది. దీంతో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. ఈ నివేదిక గురించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..ప్రముఖ కమ్యూనికేషన్స్ సంస్థ లింక్డ్ ఇన్ తెలిపిన వివరాల ప్రకారం భారతదేశంలో సుమారు 83 శాతం మంది జెన్ జడ్ యువత నెట్వర్కింగ్ చేయడంలో వెనుకబడి ఉన్నట్లు తెలిపింది. నెట్వర్కింగ్ అంటే చాలామంది కేవలం ఉద్యోగం కోసం ఇతరులను పరిచయం చేసుకోవడమే అని అనుకుంటున్నారు. కానీ వారి జీవిత విశేషాలను ఇతరులతో పంచుకోవడం.. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం .. కెరీర్ కు సంబంధించిన విషయాలను అడగడం.. ఇతరులకు చెప్పడం వంటివి ఉంటాయి.అయితే ఈ విషయాలను ఇతరులతో పంచుకోవడంలో ఇప్పుడున్న యువతలో మొహమాటం ఎక్కువగా ఉన్నట్లు లింక్డ్ ఇన్ సంస్థ తెలిపింది. దీంతో యువత ఇతరులు ఏమనుకుంటారో నన్న భయం ఎక్కువగా కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కెరీర్ ప్రారంభ విషయంలో యువత సీనియర్లను ఏదైనా విషయాలను అడగాలంటే చాలా భయపడిపోతున్నారు. అంతేకాకుండా తాము ఏదైనా మాట్లాడితే తిరస్కరిస్తారేమోనని.. తమ ఆలోచన ఇతరికి నచ్చదేమోనన్న మొహమాటంతో ఉన్నట్లు తెలుపుతున్నారు.లింక్డ్ ఇన్ తెలిపిన మరో విషయం ఏమిటంటే.. యువతలో 79 శాతం తమ కెరీర్ నెట్వర్క్ ప్రాముఖ్యత గుర్తిస్తున్నప్పటికీ.. 52 శాతం మందికి అసలు నెట్వర్కింగ్ ను ఎలా ప్రారంభించాలో తెలియడం లేదని తెలిపింది. ఇందులో భాగంగా ఇతరులతో ఎలా మాట్లాడాలి? మొదటి మెసేజ్ ఎలా పంపాలి? తమ గురించి ఎలా పరిచయం చేసుకోవాలి? అనే విషయాలను ఇతరులతో పంచుకోవడం లేదు.అయితే కొందరు నిపుణులు తెలుపుతున్న ప్రకారం నెట్వర్కింగ్ అంటే ఒకేరోజు వందల మందిని పరిచయం చేసుకోవడం కాదు.. ముందుగా తమ రంగానికి సంబంధించి ఒకరితో పరిచయం ఏర్పడి ఆ తర్వాత నెట్వర్క్ పెంచుకొని అవసరం ఉంటుందని తెలుపుతున్నారు. తమ ప్రొఫెషనల్ స్పేస్ ఇతరులను ప్రశ్నలు అడగడం.. కొత్త పరిచయాలు చేసుకోవడం వల్ల సమాజంలో అవగాహన కలుగుతుందని అంటున్నారు. అయితే నేరుగా ఇతరులతో మాట్లాడే ఇష్టం లేకపోతే సోషల్ మీడియా ఫ్లాట్ఫారం ద్వారా కూడా పరిచయం చేసుకోవచ్చని తెలుపుతున్నారు.యువతలో నెట్వర్కింగ్ సమస్త ఉంటే భారీగా అవకాశాలు కోల్పోయే అవకాశం ఉ ందని లింకుడ్ ఇన్ సంస్థ తెలుపుతుంది. కొన్నిసార్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే కాకుండా మనకు తెలిసిన వ్యక్తుల ద్వారా కూడా అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని.. ఈ నేపథ్యంలో పరిచయాలు ఎంతో ముఖ్యమని అంటున్నారు. అంతేకాకుండా తమకు ఉన్న నైపుణ్యాలను ఇతరులకు తెలపాలంటే నెట్వర్కింగ్ ఎంతో అవసరమని చెబుతున్నారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ అండ్ ఎంప్లాయర్స్ ఇతర మానవ వనరుల సర్వేల్లోని తాజా గణాంకాలు కొత్త గ్రాడ్యుయేట్ల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఔంఅఇ అంటే నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ అండ్ ఎంప్లాయర్స్ అని చెప్పాలి. ఇది అమెరికాలోని ఒక ప్రముఖ ప్రొఫెషనల్ లాభాపేక్షలేని సంస్థ, ఇది ఉన్నత విద్య మరియు కార్పొరేట్ ప్రపంచం మధ్య ఒక వంతెనలా పనిచేస్తుంది. 71.2 శాతం కంపెనీలు కొత్త గ్రాడ్యుయేట్లు ఉద్యోగానికి కేవలం కొంతమేరకు సిద్ధంగా ఉన్నారని గుర్తించాయి. కేవలం 21.6% కంపెనీలు జెన్ జీలను జాబ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని భావించాయి. 7.2% ఎంప్లాయర్లు వారు అసలు సిద్ధంగానే లేరని అభిప్రాయపడ్డారు.: ఇటీవల నియమితులైన కొత్త గ్రాడ్యుయేట్ల ఆన్-జాబ్ పనితీరు అత్యంత సంతృప్తికరంగా లేదు అని 75 శాతం కంపెనీలు అంగీకరించాయి. 800 మందికి పైగా ఊఖీ అధికారులపై జరిగిన మరో సర్వేలో 37 శాతం అధికారులు, కొత్త గ్రాడ్యుయేట్కు ఉద్యోగం ఇవ్వడం కంటే రోబోట్ లేదా ంఎ టెక్నాలజీతో పని చేసుకోవడం మంచిదని చెప్పారు.కరోనా వ్యాప్తి సమయంలో సంవత్సరాల పాటు స్కూల్స్, కాలేజీలు మూసేశారు. ఈ సమయంలో అధిక స్క్రీన్ టైమ్, మనుషుల నుంచి దూరం పాటించడం, వర్క్ ఫ్రం హోమ్ లేదా ఆన్లైన్ క్లాసుల వాతావరణం కొనసాగింది. దాంతో యువతలో ముఖాముఖి సంభాషణ, పరస్పర సమన్వయం లేకపోవడంతో, వీరిలో ఆఫీస్ నార్మ్స్ లో భారీ లోపం కనిపిస్తోంది.కొత్త విద్యార్థులు కమ్యూనికేట్ చేయడంలో, నిజ జీవిత సమస్యలను ఎదుర్కొనడంలో గత తరాల కంటే చాలా వెనుకబడుతున్నారని న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన సైకాలజీ ప్రొఫెసర్ టెస్సా వెస్ట్ అన్నారు. ఇప్పుడు ఈ లోపాలను సరిచేసి, వారిని ప్రవర్తనా నైపుణ్యాలు మెరుగుపరిచే బాధ్యత విద్యాసంస్థలపై పడింది.ఈ పెరుగుతున్న స్కిల్స్ గ్యాప్ను తగ్గించి, యువతను వర్క్ ప్లేస్కు అనుగుణంగా మార్చేందుకు నిపుణులు అనేక ముఖ్య సూచనలు చేశారు ప్రొఫెసర్ టెస్సా వెస్ట్ ప్రకారం, టెక్నికల్ స్కిల్స్ సులభంగా నేర్పించవచ్చు. కానీ మాట్లాడటం, చర్చించడం, అభిప్రాయ భేదాలను తెలపడం, టీమ్తో కలిసి పనిచేయడం నేర్చుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల విద్యాసంస్థలు సాఫ్ట్ స్కిల్స్పై ఫోకస్ చేయక తప్పదు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా ప్రొఫెసర్ పీటర్ కాపెల్లీ మాట్లాడుతూ.. ఈ సమస్యకు కేవలం కాలేజీలు, విద్యా సంస్థలనే బాధ్యులుగా చేయడం సరికాదు. కంపెనీలు కూడా ఎంట్రీ లెవల్ ఉద్యోగుల శిక్షణ, మెంటార్షిప్పై ఫోకస్ చేయడం లేదు. 2000ల తర్వాత నుంచి కొత్త ఉద్యోగులకు ఇచ్చే శిక్షణ గంటలు నిరంతరం తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు.

## పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### - ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దృష్టి సారించాలి
### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి



పెద్దపల్లి,సెప్టెంబర్ 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల ప్రశ్నించే హక్కును గౌరవించాలని,రాజకీయ విభేదాల నేపథ్యంలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ జూలపల్లిలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలపై కేసులు నమోదు చేయడాన్ని ఆయన ఖండించారు.జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంజీవ రెడ్డి మాట్లాడుతూ,ఎమ్మెల్యే విజయరమణారావు తన వైఫల్యాలను ప్రశ్నించే బీజేపీ నేతలపై పోలీసుల ద్వారా కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు.ఇదే సమయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన ఘటనపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని పోలీసు అధికారులను ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమేనని,తాము చట్టాన్ని గౌరవిస్తామని, పోలీసులు కూడా అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీల విషయంలో సమానత్వం పాటించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని,ప్రతిపక్షాలపై చర్యలు తీసుకోవడంలో చూపుతున్న శ్రద్ధను ప్రజా సమస్యల పరిష్కారంలోనూ చూపాలని డిమాండ్ చేశారు.కేసులు, అరెస్టుల పేరుతో బీజేపీ నేతలను వెనక్కి తగ్గించలేరని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే ఒత్తిడితో అక్రమ కేసులు పెట్టి బీజేపీ నేతలను వేధిస్తే పార్టీ తరపున ప్రజాస్వామ్య పద్ధతుల్లో తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్,జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్,మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు,తీగల అశోక్,కొల్లూరి స్వామి,పొన్నం వెంకటేష్,మల్లెత్తుల అంజి యాదవ్,కంచి శ్రీనివాస్,దొడ్ల రాజయ్య,అభి,మెరుగు కనకయ్య,నాగుల అన్వేష్,అందె శివ ప్రసాద్,బెజ్జంకి దిలీప్ కుమార్,రామగిరి అఖిల్,మధు తదితరులు పాల్గొన్నారు.

### 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన
## హామీలను అమలుపరచడంలో విఫలం
### బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో నైతిక విజయం
### బిఆర్ఎస్ పార్టీదే: మాజీ మంత్రి హరీష్ రావు...



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 4, (ప్రజాకలం) ప్రతినిధి. 1000 రోజుల పాలన లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలం చెందిందని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. బెల్లంపల్లి గంగారం నగర్ లో వంట వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు స్కూటీలు, మహిళలకు నెలకు 2500 రూపాయలు,పెన్షన్ 4000, వంటి అనేక హామీలను వంద రోజులు లోపు అమలు చేస్తామని,వెయ్యి రోజులైనా చేయకపోవడం అంటేనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు.రైతు బంధు, రైతు బీమా,కేసిఆర్ కిట్ కళ్యాణ్ లక్ష్మీ వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించడం లేదన్నారు.కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందయన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలో నైతిక గెలుపు బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు.. ఎవరేమి చేసిన రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్స్, సర్పంచులు,నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల
## స్వాగతోత్సవ వేడుకలు









మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజా కలం) స్థానిక పీబీ గార్డెన్లో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు 'నివోరా-2026' పేరుతో స్వాగతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాధించే విజయాలు కళాశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ. భారి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి అడ్లూరి

పెగడపల్లి 04 ప్రజా కలం ప్రతినిధి పెగడపల్లి మండలం రాంభద్రునిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకలని గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయ నిర్మాణానికి తన వంతుగా అవసరమైన సహాయాన్ని అందిస్తానని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములైతే "ఇది మన గుడి" అనే భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుందని అన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

### వెయ్యి రోజుల పాలన - నెరవేరని హామీలు - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి : మహిళలతో కలిసి వంటావార్పు-బతుకమ్మ ఆటలతో వినూత్న నిరసన





పెద్దపల్లి,సెప్టెంబర్ 04:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద దాసరి ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,వృద్ధులు,వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.మహిళలంతా కలిసి రోడ్డుపైనే కూరగాయలు తరిగి వంటావార్పు నిర్వహించారు.సుమారు రెండు గంటల పాటు ఆటపాటలు,బతుకమ్మ పాటలతో పాటు ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ఎత్తిచూపే పాటలు పాడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అమలయ్యాయని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం,వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళలకు పెంచుతామని చెప్పిన పెన్షన్లు,విద్యార్థినీలకు స్కూటీలు,కల్యాణలక్ష్మి-షాదీముబారక్ మొత్తాల పెంపు వంటి హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.ఒక్క నెల ఆగండి..రూ.4,000 పెన్షన్ ఇస్తాం అని ఎన్నికల సమయంలో చెప్పిన రేవంత్ రెడ్డి, వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదని నిలదీశారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,ఇప్పుడు ఒక్కొక్క హామీని తప్పించుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో మహిళల సంక్షేమానికి అమలు చేసిన పథకాలను ఆయన గుర్తుచేశారు.ఒంటరి మహిళలకు,బీడీ కార్మికులకు పెన్షన్లు,కేసీఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలతో మహిళలకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.బిడ్డ పుట్టినప్పటి నుంచి మహిళలు,పిల్లలు,కుటుంబాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి,కనీసం సైకిల్ కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం - మాజీ మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమత రెడ్డి

మహిళల ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఒక్కొక్కటిగా పక్కన పెట్టిందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమత రెడ్డి విమర్శించారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం చేస్తామని చెప్పి మాట తప్పడం,ఆర్థిక స్వావలంబన కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ప్రభుత్వ మోసానికి నిదర్శనమన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం,మరోవైపు ఇచ్చిన అనేక ప్రధాన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

కేసీఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను బలోపేతం చేయాల్సింది పోయి వాటి ప్రయోజనాలను మహిళలకు దూరం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల సంక్షేమాన్ని రాజకీయ ప్రచారానికి పరిమితం చేయకుండా,గతంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.మహిళలతో పాటు వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.పెన్షన్ల పెంపు హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.మహిళలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని,ఇచ్చిన హామీలకు గడువు ప్రకటించి,అమలు చేయని హామీలను వెంటనే అమలు చేయాలని దాసరి మమత రెడ్డి డిమాండ్ చేశారు. లేకపోతే మహిళలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.మహిళలు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని,హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెన్నం సుజాత-రవీందర్,మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్కుమార్,కొయ్యడ సతీష్,కొయ్యడ విక్రం,పెంచాల శ్రీధర్,బాలసాని ఈశ్వర్, హనుమంతునిపేట మాజీ సర్పంచ్ సదానందం,బయ్యపు కొమురయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.








## ఆడంబరంగా జగిత్యాలలో ఎమ్మెల్సీ
# ఎల్.రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 4 (ప్రజా కలం)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలను శుక్రవారం జగిత్యాల పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఎల్. రమణ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం**

జగిత్యాల: శాసనమండలి ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ కోరుకంటి రాము ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోరుకంటి రాము మాట్లాడుతూ.. ప్రజాసేవలో వివిధ హోదాల్లో పనిచేసిన ఎల్. రమణ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యవసర రోగులకు రక్త కొరతలేకుండా సహాయంచేయాలనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. బీఆర్ఎస్ యువజన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, మండల నాయకుడు పులి మల్లేశం గౌడ్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదినం సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ...** తెలంగాణ శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలలోని శ్రీ వాల్మీకి ఆవాసంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాసంలోని చిన్నారుల మధ్య ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఒక రోజు భోజన నిర్వహణ ఖర్చులను జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు విరాళంగా అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి ఎమ్మెల్సీ రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీష్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్‌రావు, నాయకులు నవ్వుతు రవీందర్, పులి మల్లేశం గౌడ్, చెన్న రాము, వెన్నమనేని కృష్ణారావు, వావిలాల నాగరాజు, ఆడెపు సత్యం, పెండం గంగాధర్, సింహరాజు శ్రీధర్, గాజుల శ్రీనివాస్‌తో పాటు పార్టీ శ్రేణులు, ఆవాసం ప్రతినిధులు పాల్గొన్నారు. చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులకు శ్రీ వాల్మీకి ఆవాసం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలు**

శాసనమండలి బి ఆర్ ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదిన వేడుకలను జగిత్యాల పట్టణ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఎల్. రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల యూనియన్ అధ్యక్షుడి స్థాయి నుంచి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ, ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్, రాష్ట్ర మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజాసేవ చేసిన ఎల్. రమణ నాయకత్వాన్ని పార్టీ నాయకులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, ఎల్. రమణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**భక్త మార్కండేయ ఆలయంలో**
**ఎమ్మెల్సీ ఎల్. రమణ పేరున ప్రత్యేక పూజలు**

శాసనమండలి ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ గాయత్రి అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ ఎల్. రమణ పేరున ప్రత్యేక సంకల్పం చెప్పించి అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని స్వామివారిని ప్రార్థించారు.పూజల అనంతరం భక్తులు, స్థానికులకు తీర్థప్రసాదాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం బాధ్యులు, ప్రముఖులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**చిన్నారుల మధ్య ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలు**
**శ్రీ వాల్మీకి ఆవాసంలో అన్నదానం, పండ్ల పంపిణీ**

జగిత్యాల: ఎమ్మెల్సీ, తెలంగాణ శాసనమండలి, బి ఆర్ ఎస్ పార్టీ ఉపనేత ఎల్. రమణ 65వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాలలోని శ్రీ వాల్మీకి ఆవాసంలో నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాసంలోని చిన్నారుల మధ్య ఎమ్మెల్సీ రమణ జన్మదిన వేడుకలను నిర్వహించారు..వేడుకల్లో భాగంగా జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు ఆవాసంలోని చిన్నారులకు ఒక రోజు భోజన నిర్వహణకు అయ్యే ఖర్చులను విరాళంగా అందజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము, తోట హరీశ్, పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, నాయకులు నవ్వుతు రవీందర్, పులి మల్లేశం గౌడ్, చెన్న రాము, వెన్నమనేని కృష్ణారావు, వావిలాల నాగరాజు, ఆడెపు సత్యం, పెండం గంగాధర్, సింహరాజు శ్రీధర్, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు శ్రీ వాల్మీకి ఆవాసం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండువగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు
### - గ్రామాలలో ఉట్టి కొట్టిన యువకులు



గొల్లపల్లి, సెప్టెంబర్ 04 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు లోత్తునూర్ వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆలయాలను పువ్వులతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మండల కేంద్రంలోని రామాలయం నుండి డప్పు చప్పుళ్ళు,డమరుక నాదల మధ్యఊరేగింపు వెళ్ళి స్థానిక బస్టాండ్ సమీపంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో సాయంత్రం భజనలు, కీర్తనలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించాయి. లోత్తునూర్ గ్రామంలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మ ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో 70 మంది
## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
### సెప్టెంబర్ 7న జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 04 (ప్రజా కలం) : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లాలో 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా స్థాయిలో ఘనంగా సన్మానించేందుకు సెప్టెంబర్ 7వ తేదీన నాగర్‌కర్నూల్ ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగానికి సేవలు అందిస్తూ బోధన రంగంలో విద్యార్థుల ప్రతిభ కనబరిచి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు విద్యాశాఖ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు

## వర్ధన్నపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో
## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉట్టి కొట్టే ఉత్సాహం శ్రీకృష్ణ నామస్మరణం - డప్పు చప్పుళ్లు.. మంగళహారతులతో సందడి**
**రాధాకృష్ణుల శోభాయాత్ర.. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణ**
**-వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు**

సెప్టెంబర్ 4 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక బొడ్రాయి వద్ద యాదవ సంఘం కుల పెద్ద, మున్సిపాలిటీ 11వ డివిజన్ కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధలతో పాటు సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించాయి.వేద పండితులు కలకోట గోపాలచార్యులు మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత యాదవ సంఘం నాయకులు గ్రామ దేవతలైన గడ్డి మైసమ్మ, పోచమ్మ, బొడ్రాయి దేవతలను డప్పు చప్పుళ్ల మధ్య దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మంగళహారతులు, డప్పు వాయిద్యాల నడుమ రాధాకృష్ణుల చిత్రపటంతో పాటు శ్రీకృష్ణుడికి ప్రీతిపాత్రమైన ఉట్టిని బొడ్రాయి వద్దకు తీసుకువచ్చారు. పట్టణ ప్రజలు, యువకుల సమక్షంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరిపించారు.



కులమతాలకు అతీతమైన పండుగ

ఈ సందర్భంగా సిలివేరు కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకునే పర్వదినమని తెలిపారు. యాదవుల పరిరక్షణ కోసం శ్రీకృష్ణుడు ద్వారకా నగరాన్ని నిర్మించాడని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు సహకరించిన మున్సిపల్, పోలీసు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉట్టికొట్టే కార్యక్రమంతో యువత సందడి

అనంతరం నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణ యువకులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి-రాజేందర్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ వై. సంజీవరావు, ఎస్సైలు సాయిబాబు, మేరుగు రాజు, 9వ డివిజన్ కౌన్సిలర్ చిలువేరు రమ-సింగరబోయిన రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, తిరుపతి సురేష్, బానోత్ జ్యోతి-నవీన్, తుమ్మల అరుణ-శ్రీధర్, బెజ్జం పాపారావు, వాణికుమార్, కమిలి కిమాన్ నాయక్, దేవేందర్ నాయక్‌తో పాటు యాదవ సంఘం నాయకులు బక్కతట్ల దూడాలు యాదవ్, కందుగుల నర్సయ్య యాదవ్, చందు మల్లయ్య యాదవ్, చందు సాయిలు యాదవ్, సిలివేరు శ్రీధర్ యాదవ్, మంచాల రామకృష్ణ యాదవ్, బక్కతట్ల రాజు యాదవ్, దోపతి అశోక్ యాదవ్, జక్కుల సాయిలు యాదవ్, బక్కతట్ల వెంకన్న యాదవ్, గండు సమ్మయ్య యాదవ్, సింగరబోయిన కృష్ణమూర్తి యాదవ్, మద్దెబోయిన సోమయ్య యాదవ్, సిలివేరు రాజకుమార్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, డా. సితాలే చంద్రశేఖర్ యాదవ్, పెద్దబోయిన కొమురయ్య యాదవ్, పెద్దబోయిన రాజు యాదవ్, జక్కుల వెంకటయ్య యాదవ్, చందు రవి యాదవ్, పెద్దబోయిన రాజేష్ యాదవ్, రాజబోయిన మహేష్ యాదవ్, రాజబోయిన అశోక్ యాదవ్, మేకల ప్రభాకర్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, సిలివేరు వేణు యాదవ్, సిలివేరు మహేష్ యాదవ్, బేతి సోమన్న యాదవ్, సిలివేరు హర్షవర్ధన్ యాదవ్, సిలివేరు భరద్వాజ్ యాదవ్, జక్కుల రాహుల్ యాదవ్, చందు వెంకటేష్ యాదవ్, చందు శేఖర్ యాదవ్, కందుగుల వెంకటేష్ యాదవ్ తదితరులతో పాటు యాదవ సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండపర్తిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం
### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - నకర కంటి మోహన్ గౌడ్

సెప్టెంబర్ 3 ఐనవోలు :(ప్రజా కలం ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అయినవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకర కంటి మోహన్ గౌడ్ అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కొండపర్తి గ్రామంలోని కుమ్మరివాడ నుంచి బస్టాండ్ వాటర్ ప్లాంట్ వరకు సుమారు 1.2 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, రూ.500 గ్యాస్ వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. కొండపర్తి రోడ్డు పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలపల్లి శివశంకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గద్దల సుమన్, ఉప సర్పంచ్ పిట్టల సుధీర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## తానూర్ డిస్కవరీ డ్రీమ్స్ స్కూల్లో
## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



తానూర్, సెప్టెంబర్ 04(ప్రజా కలం):

మండల కేంద్రంలోని డిస్కవరీ డ్రీమ్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు, పాఠశాల ప్రిన్సిపాల్ వోల్కోడ్ పెంటాజి, కరస్పాండెంట్ బయ్యావాడ్ రాజు ల పర్యవేక్షణలో విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు, ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కార్మికులను ఏకం చేసి పోరాటాలకు సిద్ధం కావాలి
### - ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి: మారేడు శివశంకర్




నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 4 ప్రజా కలం (ప్రతినిధి):

6, 7, 8 తేదీల్లో కరీంనగర్ పట్టణంలో నిర్వహించే ఏఐటియుసి రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఈ మహాసభలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులను ఏకం చేసి హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, సమాన పనికి సమాన వేతనం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని కోరారు. హమాలీ కార్మికుల పిల్లలకు కార్పొరేట్ విద్య, వైద్యంలో అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ పథకాల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్మికుల పోరాటాల ఫలితంగానే అనేక కార్మిక హక్కులు, చట్టాలు సాధించుకున్నామని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు భవిష్యత్తులోనూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు

# అధికార పార్టీలో ఉంటూ.. సొంత పార్టీకి వెన్నుపోటా!??

## – పార్టీలో ఉంటూ ప్రత్యర్థులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు
## – ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరం.. గ్రూపు రాజకీయాలతో పార్టీకి గండి
## – పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలి: మాజీ ఎంపిటిసి బొల్లెపెల్లి మధు



సెప్టెంబర్ 3 అయినవోలు:– (ప్రజా కలం ప్రతినిధి )

అధికార పార్టీలో పదవి అనుభవిస్తూ.. అదే పార్టీని బలహీనపరిచేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు అయినవోలు మండల రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, ప్రత్యర్థి పార్టీ కార్యకలాపాలకు పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎమ్మెల్యే వస్తే.. ఈయన రారు?**

ప్రజా ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నప్పటికీ, కావాలనే కొందరు నాయకులు ఆ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ కార్యక్రమాల కంటే వ్యక్తిగత ఆధిపత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**“నేను లేకుండా ఎమ్మెల్యే ఎవరు?” అనే ధోరణి!** స్థానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ పార్టీ శ్రేణుల్లో విభేదాలు సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాయకత్వాన్ని గౌరవించకుండా వ్యక్తిగత ఇమేజ్ కోసం రాజకీయాలు చేయడం పార్టీకి నష్టం చేస్తుందని కార్యకర్తలు అంటున్నారు.

**ఎన్నికల్లో లోపల ఒకటి.. బయట మరొకటి!??**

స్థానిక ఎన్నికల సమయంలో సొంత పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా అనుచరులను ఇతర పార్టీలకు పంపి వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ గుర్తుపై గెలిచిన వార్డు సభ్యులపై ఒత్తిడి తెచ్చి ప్రత్యర్థి పార్టీ సర్పంచ్‌కు మద్దతు ఇవ్వాలని బెదిరించారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

**వెయ్యి రోజుల పాలనకు దూరం.. గ్రూపు రాజకీయాలకు దగ్గర??**

ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల పాలనా కార్యక్రమానికి సైతం దూరంగా ఉండటం పట్ల పార్టీ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. అదే సమయంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రత్యేక గ్రూపును తయారు చేసి పార్టీని అంతర్గతంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**బీఆర్ఎస్ కార్యక్రమాల వెనుక ఎవరి హస్తం???**

అధికార పార్టీలో కొనసాగుతూనే బీఆర్ఎస్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు మరింత రాజకీయ వేడిని పెంచుతున్నాయి. పార్టీ నాయకత్వంతో కలిసి ప్రజా సమస్యలపై పనిచేయాల్సిన సమయంలో ప్రత్యర్థి శిబిరంతో సన్నిహితంగా వ్యవహరించడం వెనుక ఉద్దేశమేంటని పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

**పార్టీ కోసం కాదు.. పార్టీ పతనం కోసమేనా???**

పార్టీ బలోపేతం కోసం పనిచేయాల్సిన నాయకులు అంతర్గత విభేదాలను పెంచితే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు నష్టపోతారని విమర్శలు వస్తున్నాయి. వ్యక్తిగత ఆధిపత్యం కోసం పార్టీ ప్రయోజనాలను పక్కన పెట్టే ధోరణికి అధిష్ఠానం అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

**సస్పెన్షన్ చేయాలి.. విచారణ జరపాలి...** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు పీసీసీ అధ్యక్షుడిని డిమాండ్ చేశారు. పార్టీలో ఉంటూ పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసే వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

# పదేళ్ల విధ్వంసం మర్చిపోయి... వెయ్యి రోజుల నిరసనలా?

## - అప్పుల తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించి.. ఇప్పుడు రోడ్లపై పడుకోవడం హాస్యాస్పదం
## - బీఆర్ఎస్ అసత్యారోపణలను ప్రజలు నమ్మరు.
## - ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశాం.. మిగతావీ గడువులోపే పూర్తి చేస్తాం
## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ధ్వజం.

సెప్టెంబర్ 04 (ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ / వర్ధన్నపేట)

పదేళ్ల పాలనలో తెలంగాణను భారీ అప్పుల ఊబిలోకి నెట్టి, అనేక హామీలను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రోడ్లపై పడుకోవడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. పదేళ్ల పాలనలో చేసిన తప్పులకు సమాధానం చెప్పకుండా, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసనల పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన స్పందిస్తూ, “పదేళ్ల విధ్వంసానికి కారణమైన వారు ఇప్పుడు రోడ్లపై పడుకొని, బోర్లాపడి ప్రజల సానుభూతి పొందాలని చూస్తే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు” అని వ్యాఖ్యానించారు. మిగులు బడ్జెట్ నుంచి అప్పుల తెలంగాణ వరకు... ఎవరి పాలనలో ఏం జరిగింది? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌తో పాటు పరిమిత అప్పులు ఉన్న పరిస్థితిని గుర్తు చేశారు. అనంతరం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంపై భారీ స్థాయిలో అప్పుల భారం పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన అప్పుల వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో గణనీయమైన భాగం గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీలు చెల్లించడానికే వెళ్తోందని తెలిపారు. మరోవైపు ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.



“అప్పుల భారాన్ని మోస్తూనే సంక్షేమాన్ని కొనసాగించడం అంత సులభం కాదు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తూ తెలంగాణ పునర్నిర్మాణానికి శ్రమిస్తున్నారు” అని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.

హామీలు నెరవేర్చని వారికి ప్రశ్నించే హక్కు ఎక్కడిది?

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఇచ్చిన అనేక కీలక హామీలు అమలుకు నోచుకోలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.

బీఆర్ఎస్ ‘బాకీ కార్డు’ ఇదే...

దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయలేదు.

కేజీ టు పీజీ ఉచిత విద్య హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం అనేక చోట్ల అసంపూర్తిగానే మిగిలింది.

దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ హామీ నెరవేరలేదు.

నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.

ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని చెప్పి అమలు చేయలేదు.

తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం, చేయూత అందలేదని విమర్శలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం కార్పొరేషన్లను సమర్థవంతంగా బలోపేతం చేయలేకపోయారు. “ఈ హామీలన్నింటికీ ముందు బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలి. పదేళ్లలో చేయలేనివారు, రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించడం రాజకీయ అవకాశవాదం” అని నాగరాజు విమర్శించారు.

ఆరు గ్యారంటీల్లో నాలుగు అమలు చేశాం... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు ప్రధాన హామీలను అమలు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేయడమే కాకుండా, ప్రజల అవసరాలను గుర్తించి ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నామని చెప్పారు. “ఐదేళ్ల పాలనా గడువు ముగిసేలోపే ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతాం” అని స్పష్టం చేశారు.

ప్రజల కోసం నిరంతర పోరాటం...వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ప్రజలు అడిగిన సమస్యలకే పరిమితం కాకుండా, అడగకముందే వారి అవసరాలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరు

ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. అధికారాన్ని కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లేందుకు సరైన అంశాలు లేకపోవడంతో నిరసనల పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. “పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పకుండా, వెయ్యి రోజుల పాలనపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజలను మోసం చేసే ప్రయత్నం. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దు” అని విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం...**తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. గత పాలనలో రాష్ట్రం అప్పుల భారంతో సతమతమైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. “మళ్లీ బీఆర్ఎస్ పాలన వస్తే తెలంగాణ మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ప్రజాభివృద్ధి ఆగిపోతుంది. అందుకే ప్రజలు నిజానిజాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలి” అని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే నాగరాజు సూటి ప్రశ్నలు

పదేళ్లలో హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌కు...

వెయ్యి రోజుల ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా?

అప్పుల భారం మోపిన వారు...

ఇప్పుడు అభివృద్ధిపై ఉపన్యాసాలు చేయడం ఎంతవరకు సమంజసం?

ప్రజల తీర్పును గౌరవించకుండా...

రోడ్లపై రాజకీయ నాటకాలతో మళ్లీ నమ్మకం పొందగలరా?

# ఝురి బి గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..

తానూర్, సెప్టెంబర్ 4(ప్రజా కలం): మండలం ఝురి బి గ్రామంలో లకపతి వార్ రాజు కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవీదాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా మేకల దేవీదాస్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలవుతోందన్నారు,ఈ పథకం మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమంలో గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాల్లో యుటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య సేవలు చిరస్మరణీయం




– సీపీఎం నాయకులు ఘనంగా సన్మానం

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 4 (ప్రజా కలం):

యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు కే. జంగయ్య పదవీ విరమణ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా వెలమ సంఘం ఫంక్షన్ హాల్లో ఘనంగా పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సుదీర్ఘ సేవలను సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కొనియాడారు. ఈ సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ సాగర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల సాధన కోసం కే. జంగయ్య చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఉద్యమాల ద్వారా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ప్రజా, కార్మిక, ఉద్యోగ ఉద్యమాలకు తన అనుభవాన్ని అందించాలని ఆకాంక్షించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉపాధ్యాయ, ప్రజా ఉద్యమాల్లో జంగయ్య చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఆయన సేవలు, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన పదవి విరమణ చేసినప్పటికీ సామాజిక బాధ్యతల నుంచి విశ్రాంతి లేదని ప్రజా సమస్యలపై అనుభవం ఉద్యమ స్ఫూర్తి సమాజానికి ఉపయోగ పడాలని పలువురు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, దేశ్యానాయక్, గీత, బి. ఆంజనేయులు, సి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# హామీలతో గద్దెనెక్కి.. ప్రజల ఆశలను గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం!

## - బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు
## - మల్దకల్‌లో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ భారీ నిరసన








గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. గద్వాల టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు, రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, మల్దకల్ బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిపై వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు.

అంతకుముందు శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బాసు శ్యామల హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రూ.2,500, వృద్ధులు, దివ్యాంగుల పింఛన్ల పెంపు, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. “ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల ఆశలను విస్మరిస్తే బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుంది. హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు” అని ఆయన స్పష్టం చేశారు.

హామీల అమలుపై ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొలాలు ఎండుతున్నాయి..

## మహిళలకు రక్షణ లేదు.. గౌరవం లేదు..
## పేదింట్లో ఆడపిల్ల పెళ్లి భారంగా మారింది – మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 04:

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని బీ ఆర్ ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వంట వార్పు కార్యక్రమం లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అంత కంటే ముందు పార్టీ కార్యాలయం నుంచి అంబెడ్కర్ చౌరస్తా మీదుగా తెలంగాణ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలతో మోసపోయింది మహిళలే.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు.. గౌరవం లేదు.. వేధింపులు.. హత్యలు.. అత్యాచారాలు పెరిగినాయి.

4000 వేల పెన్షన్ ఇస్తామని.. ఇంట్లో అర్హులైన అందరికీ ఇస్తామని చెబితే మోసపోయి ఓట్లు వేశారు. తులం బంగారం ఇస్తామని మాట తప్పింద్రు.. కళ్యాణ లక్ష్మి అందడం లేదు. పేదింట్లో ఆడపిల్ల పెళ్లి భారంగా మారింది. పుట్టిన పిల్లలకు కేసీఆర్ కిట్ లేదు.. ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు.. మహిళలకు పౌష్టికాహారం అందడం లేదు. కేసీఆర్ గారు ఉన్నప్పుడు కేసీఆర్ కిట్.. ఆడపిల్ల పుడితే 13 వేలు, మగ పిల్లవాడు పుడితే 12 వేల ప్రోత్సాహకంతో పాటు కెసిఆర్ కిట్ ఇచ్చాము. మహిళలకు నీటి ఇబ్బంది లేకుండా ఇంటింటికీ నల్లా ఇచ్చి నీరు ఇచ్చాము. మహిళలకు స్కూటీ ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. పొలాలు ఎండుతున్నాయి.. యూరియా దొరకడం లేదు.. పెన్షన్ సరిగ్గా రావడం లేదు అంటూ మహిళలు చెబుతున్నారు. రైతులు చనిపోతే రైతు బీమా ఇస్తే వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేది.. కానీ ఇప్పుడు నిలిపివేశారు. కేసీఆర్ గారి వెంట ఉంటామని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం.. కేసులకు భయపడవద్దు.. మనల్ని ఇబ్బంది పెట్టిన వారికి సమాధానం చెప్తాము.. కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాము. నియోజకవర్గం పరిధిలో 400 ఎకరాల భూములను (22ఏ)నిషేధిత జాబితాలో పెట్టారు... ఇండ్లు.. భూములు నిషేధిత జాబితాలో పెట్టారు. నిషేధిత జాబితాలో పెట్టి భూములు కబ్జా చేయడానికి.. పర్సంటేజీల కోసం ఇలా నిషేధిత జాబితాలో పెట్టారు. కలెక్టర్.. ఇతర అధికారులు నిషేధిత జాబితాపై స్పష్టత ఇవ్వాలి. ఇలాంటి వ్యవహారాలకు కారణమైన పొంగులేటిని కొండా సురేఖ లెక్క తొలగించాలి. చాలా మంది మంత్రులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి.. వారిపై చర్యలు తీసుకోవాలి. వందలాది, వేలాది మంది మహిళలు నిరసన కార్యక్రమం లో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద, మహిళా కార్పొరేటర్లు ఆర్.జ్యోతి, సరస్వతి, మంజుల, మీరబాయ్,లక్ష్మి, నాయకురాళ్లు జ్యోతి,సుధా శ్రీ,సుధ, గాయత్రి, తిరుపతమ్మ, లావణ్య, ప్రతిభ, జహీదా భాను, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రెహమాన్, మాజీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల అభివృద్ధి లక్ష్యం

**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల అభివృద్ధి - సూరారం అభివృద్ధికి రూ.2 కోట్ల 4 లక్షలతో మౌలిక వసతుల కల్పన**

**- పనులకు శంకుస్థాపన చేసిన ఎం.పి.డి.కె.అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 04:

సూరారం గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని మహబూబ్‌నగర్ ఎంపీ డికె .అరుణ అన్నారు. బాలానగర్ మండలం సూరారం గ్రామ పంచాయతీలో రూ.2 కోట్ల 4 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శుక్రవారం ఎంపీ డీకే అరుణ శంకుస్థాపన చేశారు. అనంతరం వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సూరారం ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.పి డి. కె అరుణ మాట్లాడుతూ, పార్టీలు వేరైనా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేస్తున్నామని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 20 గ్రామాలను హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. 5 గ్రామాలకు దాదాపు 7 కోట్ల 72 లక్షల నిధులు హెచ్చు ఎం .డి. ఏ ద్వారా తీసుకు వచ్చారని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని అభినందించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే త్రాగు నీరు,లైటింగ్,డ్రైనేజీ,పరిశుభ్రత ముఖ్యం అన్నారు. సూరారం గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచి, ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన సూరారం ప్రాథమిక పాఠశాల భవనం స్థానంలో వి-గార్డ్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నూతన భవనాన్ని నిర్మించినట్లు ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వి.బి.జి.ఆర్.ఎం.జి. చట్టం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలు, అంగన్‌వాడీలు, గ్రామ పంచాయతీ భవనాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని, దీనిపై కలెక్టర్ ఉన్నతాధికారులను పంపించి సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, సూరారం గ్రామ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.2 కోట్ల 4 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు చేపట్టి గ్రామ మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు. గతంలో సూరారం గ్రామం జడ్చర్ల నియోజకవర్గంలో ఉందా, షాద్‌నగర్ పరిధిలో ఉందా అనే అయోమయం ఉండేదని, దీంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని తెలిపారు. గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఎంపీ డీకే అరుణను సూరారం గ్రామానికి రావాలని కోరినట్లు చెప్పారు. బాలానగర్ మండలానికి జవహర్ నవోదయ విద్యాలయం రావడానికి ఎంపీ డీకే అరుణ కృషి కీలకమని అన్నారు. విద్యాలయం కోసం సుమారు 20 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, భూమిని అప్పగించే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. హెచ్ఎండీఏ పరిధిలోకి నవాబ్ పేట,బాలానగర్ మండలాల నుండి వచ్చిన 20 గ్రామాల



అభివృద్ధికి దశలవారీగా నిధులు తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తొలి దశలో ఐదు గ్రామాలకు నిధులు మంజూరయ్యాయని, , నందారం గ్రామానికి రూ.ఒక కోటి 20 లక్షలు,బాలానగర్ మండలానికి 2 కోట్లు, మోదంపల్లి కి రూ.ఒక కోటి 41 లక్షలు గుండేడ్ గ్రామానికి రూ.1 కోటి 10 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు. 5 గ్రామాలకు నిధులు మంజూరు మొదటి దశలో అయినవి,మిగిలిన 15 గ్రామాలకు కూడా దశలవారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆగిపోయిన కొన్నిరోడ్లు, ఆర్థిక శాఖ నుండి నిధులు ఇప్పిస్తాననీ,పూర్తి చేస్తానని, ఈ రోడ్డు డబుల్ రోడ్డు మంజూరు అయిందని అన్ని పూర్తి చేస్తామని తెలిపారు. బాలానగర్ మండలంలో యంగ్ ఇండియా స్కూల్‌తో పాటు నవోదయ విద్యాలయం అందుబాటులోకి వస్తే విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. సూరారం గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాంజిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. హెచ్ఎండీఏ నుంచి ఒక గ్రామ పంచాయతీకి రూ.2.04 కోట్ల నిధులు మంజూరు కావడం అభినందనీయమన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా, అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతతో పూర్తయితే సూరారం గ్రామ పంచాయతీని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. గ్రామ సర్పంచ్ ప్రస్తావించిన చెక్‌డ్యామ్‌లు, ట్రాక్టర్ల అవసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బాలానగర్ మార్కెట్ చైర్మన్, గుమ్మల అశ్వినీ, సూరారం గ్రామ సర్పంచ్ యాదమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**- ప్రభుత్వ విప్ శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 04: మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ ఎస్. జగదీశ్వర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ప్రభుత్వ విప్ లిశ్రీ యెన్నం



శ్రీనివాస్ రెడ్డి లి పేర్కొన్నారు. పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్‌లో జగదీశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జగదీశ్వర్ రెడ్డి చూపిన చొరవ, పట్టుదల ఎంతో విలువైనవని అన్నారు. పార్టీలకు అతీతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమైనదని కొనియాడారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ స్వామిని దర్శించుకున్న సీఐ దంపతులు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శీను దంపతులు శ్రీకృష్ణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పాండు స్వామి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శీను మాట్లాడుతూ కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో సద్దలోనిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, ఎస్సై కొండ శ్రీహరి, పోలీస్ సిబ్బంది, ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎలా ఉన్నావమ్మా... అక్షిత

**తల్లంపాడులో చిన్నారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి**



పాలేరు సెప్టెంబర్ 04 (ప్రజా కలం న్యూస్ )

తలంపాడు గ్రామానికి చెందిన మూడో తరగతి విద్యార్థిని రెంటాల అక్షిత గతంలో తన అమ్మమ్మతో కలిసి బస్సులో వెళ్లి వస్తుండగా.. కిటికీ వద్ద కూర్చున్న చిన్నారి చేతికి మరో బస్సు ప్రమాదవశాత్తు తగిలి కుడి చేతికి తీవ్రగాయమైంది. గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ ద్వారా విషయం తెలుసుకుని. గతంలో కిమ్స్ ఆస్పత్రిలో మంత్రి తరఫున చికిత్స చేయించగా పూర్తిగా కోలుకుంది. తాజాగా శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ చిన్నారి ఇంటికి వెళ్లి.. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని, తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అభయమిచ్చారు. అలాగే ఆ బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, కస్నా తండా సర్పంచ్ పాపా నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కృష్ణ, పంతులు నాయక్, గ్రామ పెద్ద ఎన్ వీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఘనంగా అన్నదానం

**– గౌని సర్వార్‌రెడ్డి జ్ఞాపకార్థం భక్తులకు అన్నప్రసాద వితరణ**

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి సందర్భంగా భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గద్వాల మండలం బీరెల్లి గ్రామానికి చెందిన గౌని సర్వార్‌రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని బీరెల్లి గ్రామ సర్పంచ్ కవిత రాధాకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వయంభు కృష్ణస్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌని సర్వార్‌రెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం పట్ల పలువురు కవిత రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, ఆలయ అర్చకులు పాండు స్వామి, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## ఇంటి పెరటిలో గంజాయి సాగు

**పోలీసుల తనిఖీల్లో మొక్కలు గుర్తింపు**



నిర్మల్ సెప్టెంబర్ 4 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఇంటి పెరటిలో గంజాయి మొక్కలను పెంచుతున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుబీర్ మండలం గోడపూర్ గ్రామంలో ఇంటి పెరట్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి మొక్కలు పెంచుతున్న ఒక వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఇంటి పరిసరాల్లో పెంచుతున్న అనుమానిత గంజాయి మొక్కలను గుర్తించి, పోలీసులు మొక్కలను స్వాధీనం చేసుకుని, ఘటనపై విచారణ చేపట్టారు.

గోడాపూర్ గ్రామానికి చెందిన షేక్ నసీర్ అనే వ్యక్తి తన ఇంటి చుట్టుపక్కల, పెరట్లో నిషేధిత గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు కుబీర్ పోలీసులకు నమ్మదగిన ఈ సమాచారంతో భైంసా రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి, ఎస్సై కృష్ణారెడ్డి పోలీస్ బృందంతో నసీర్ నివాసంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సోదాల్లో నసీర్ తన ఇంటి వెనుక భాగంలో రహస్యంగా పెంచుతున్న రెండు భారీ గంజాయి మొక్కలను పోలీసులు కనుగొన్నారు. ఆ మొక్కలను వెంటనే స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితుడు నసీర్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలో గంజాయి, ఇతర ఎలాంటి మత్తు పదార్థాల విక్రయాలు లేదా సాగు చేసినా సహించేది లేదని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల పరిధిలో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

## ఎంపీ వద్దిరాజు టీచర్స్ డే శుభాకాంక్షలు



ఖమ్మం సెప్టెంబర్ 04(ప్రజా కలం న్యూస్ )

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గురువులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సుప్రసిద్ధ విద్యావేత్త,భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా 1962వ సంవత్సరం నుంచి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. గొప్ప తత్వవేత్తగా పేరొందిన రాధాకృష్ణన్ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేసిన మొట్టమొదటి భారతీయుడని,ఆంధ్రా,బనారస్ హిందూ విశ్వవిద్యాలయాల ఉప కులపతిగా పని చేశారన్నారు. సోవియట్ రష్యాలో భారత రాయబారిగా,ఉప రాష్ట్రపతిగా,రాష్ట్రపతిగా, విద్యావేత్తగా దేశానికి ఆయన అందించిన విశేష సేవలకు గాను ప్రభుత్వం నుంచి భారతరత్న పురస్కారాన్ని అందుకున్న రాధాకృష్ణన్ తెలుగు వాడు కావడం మనందరికి గర్వకారణం అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయుడు మంచి ఆలోచనలు,క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన జీవన విధానం నేర్పించే మార్గదర్శి అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని,గురువులను సమాజం గౌరవప్రదంగా చూస్తుందన్నారు. "మాతృదేవోభవ","పితృదేవోభవ", "ఆచార్య దేవోభవ" అనే భావన మన భారతీయ సంస్కృతిలో ఇమిడి ఉందని, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత గురువునే గౌరవిస్తామని, పూజిస్తామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. రాధాకృష్ణన్ విద్యకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారని "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది"అని చెప్పారన్నారు. ఆయన జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5వతేదీన పాఠశాలలు,కళాశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఆ మహనీయుడి జీవిత చరిత్రను చదివి స్ఫూర్తిపొంది ఉన్నతంగా ఎదగాల్సిందిగా విద్యార్థులు, యువతకు ఆయన హితవు పలికారు. రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరుతూ ఉపాధ్యాయులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చదువుకు ఆర్థిక అడ్డంకి ఉండకూడదు

**యువకుడి న్యాయవిద్యకు కందాల ఉపేందర్ రెడ్డి, అండ మూడు సంవత్సరాల న్యాయవిద్యకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం హామీ.. తొలి ఏడాది ఫీజు రూ.లక్ష డీడీ అందజేత**



పాలేరు సెప్టెంబర్ 04(ప్రజా కలం న్యూస్ ) ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో గత రెండేళ్లుగా పనిచేస్తున్న రాజారం గ్రామానికి చెందిన గుండాల గణేష్ న్యాయవిద్య అభ్యసించాలనే కోరికను తెలుసుకున్న కందాల ఉపేందర్ రెడ్డి ఆయన చదువుకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. గణేష్ లాసెట్ ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించినప్పటికీ, తన ఆర్థిక పరిస్థితుల కారణంగా యాజమాన్య కోటాలో న్యాయవిద్యకు అవసరమైన ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న కందాల ఉపేందర్ రెడ్డి.. గణేష్ న్యాయవిద్యను పూర్తిచేసే వరకు మూడు సంవత్సరాలకు అయ్యే మొత్తం రూ.3 లక్షల ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తొలి సంవత్సరంఫీజు కోసం రూ.1లక్ష విలువైన డీడీని గణేష్‌కు అందజేశారు. తన న్యాయవిద్యకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన కందాల ఉపేందర్ రెడ్డికి గణేష్, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, వార్డు మెంబర్ బాణాల వెంకటరెడ్డి, రంగాపురం రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాకలం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల విహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షులు అనుమోలు వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ, దేశ భద్రత కోసం విశ్వహిందూ పరిషత్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో దేశభక్తి, దైవభక్తిని పెంపొందించి దేశ సేవకు పాటుపడేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాష్టమి వేడుకలకు ఆహ్వానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రామకృష్ణ, పోలబోయిన రామయ్య, కొర్స మంజుల, వనపర్తి జయశ్రీ, సాంబశివరావు, సంధ్య, మహేశ్వరి, ఎట్టి సుహాసిని, పునేం బుచ్చమ్మ, కొమరం రాజేశ్వరి, పునేం పుల్లయ్య, ఎట్టి రవీంద్రకుమారి, కొమరం ఊర్మిళాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాలువ నీరందక ఎండుతున్న వరి పొలాలు

**– జింజేరు టైలెండ్ రైతుల ఆవేదన.. క్రాప్ హాలిడే ప్రకటించాలని డిమాండ్**

పెదన: మండలంలోని జింజేరు గ్రామంలో కాలువ నీరు అందక వరి పొలాలు ఎండిపోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం కాలువ చివరి ఆయకట్టు (టైలెండ్) కావడంతో ఎగువ ప్రాంతాల రైతులు మోటార్లు, ఇంజిన్లతో నీటిని తోడుకోవడంతో దిగువకు చుక్కనీరు కూడా రావడం లేదని వాపోతున్నారు. వరి సాగుకు ఇప్పటికే ఎకరానికి సుమారు రూ.20 వేల వరకు ఖర్చు చేశామని, పంట ఎండిపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు తెలిపారు. తమ ప్రాంత భూములు ఆరుతడి పంటలకు అనుకూలంగా ఉండవని, వరి సాగుకే అనుకూలమని పేర్కొన్నారు. కాలువలను జింజేరు వరకు తీసుకువచ్చి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగు పనులు లేక రైతు కూలీలకు ఉపాధి కరువైందని, ఉపాధి హామీ పనులు కూడా సక్రమంగా లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నీరు అందించని పక్షంలో క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరానికి రూ.50 వేల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమస్యను పెదన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు. లేకపోతే చేసిన అప్పులు తీర్చలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎర్రదొడ్డికి 1,526 పట్టాదార్ పాస్‌బుక్‌లు మంజూరు

**లబ్ధిదారులకు పాస్‌బుక్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

కోడుమూరు : ఎర్రదొడ్డి గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గ్రామానికి దాదాపు 1,526 పట్టాదార్ పాస్‌బుక్‌లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ఎర్రదొడ్డి గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామసభ కార్యక్రమానికి కోడుమూరు శాసనసభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు పట్టాదార్ పాస్‌బుక్‌లను పంపిణీ చేశారు. పాస్‌బుక్‌లు అందుకున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టాదార్ పాస్‌బుక్‌లు రైతులకు ఎంతో కీలకమైనవని, భూమికి సంబంధించిన హక్కులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామసభలో రైతులు, గ్రామస్థులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సంబంధిత సమస్యలు, పాస్‌బుక్‌లకు సంబంధించిన అంశాలను పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యమే ప్రధానం

కాకినాడ : స్థానిక కాకినాడ లో ఉన్న పైండా సత్తిరాజు మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల,సాలిపేట లో ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో కాకినాడ జిల్లా లోని ఉపాధ్యాయులకు,ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ దంత ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పించారు. “దంతాలను ఆరోగ్యంగా, బలంగా ఉంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను పి పి టి ద్వారా వివరించారు,ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ”ఉదయం నిద్రలేచిన తర్వాత మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని,మృదువైన బ్రష్‌ను ఉపయోగించి, దంతాలపై వృత్తాకారంలో కనీసం 2 నిమిషాల పాటు బ్రష్ చేయాలని,పళ్ల మధ్య ఇరుక్కుపోయిన ఆహార పదార్థాలను తొలగించడానికి రోజుకు ఒకసారి డెంటల్ ఫ్లాస్ వాడటం మంచిదని, మనం తీసుకునే ఆహారంలో ఫాస్ట్ ఫుడ్స్, చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్, చాక్లెట్లు దంతాలపై ఎనామిల్‌ను దెబ్బతీస్తాయని ఇవి తిన్న వెంటనే నోటిని శుభ్రంగా పుక్కిలించాలని, నీరు తాగడం వల్ల నోట్లో లాలాజలం ఉత్పత్తి పెరిగి, దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుందని, ప్రతి 6 నెలలకొకసారి దంత వైద్యుడిని సంప్రదించి చెకప్ చేయించుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు డా అడ్డాల ని ఘనంగా సన్మానించారు.

## ఐటీ టవర్‌ను ఎంప్లాయ్‌మెంట్ హబ్‌గా మార్చాలి

కరీంనగర్ : ఐటీ టవర్‌ను ఎంప్లాయ్‌మెంట్ హబ్‌గాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇండస్ట్రియల్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ టవర్‌లో ఖాళీగా ఉన్న స్థలాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావడంతో పాటు ఐటీ సంస్థలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బీపీఓలు, స్టార్టప్‌లను తీసుకువచ్చి స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలని కోరారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రత్యేక ప్లేస్‌మెంట్ వ్యవస్థను అందుబాటులోకి తేవాలని అన్నారు. ధర్నా అనంతరం నాయకులు ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని జోనల్ మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని నరేష్ పటేల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, ఉపాధ్యక్షులు శివకుమార్, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శులు అరవింద్, విజయ్‌తో పాటు లక్ష్మణ్, నితిన్, విష్ణు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి : గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులతో పాటు సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మే పునర్నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ రూపొందించుకొని, వాటి ప్రకారం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దేవాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణంలో నాణ్యమైన కృష్ణ శిలలను తెప్పించి అవసరమైన కార్వింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాతి పనులను వేగవంతం చేసేందుకు ముగ్గురు కాంట్రాక్టర్లతో పనులు కొనసాగించాలని, సివిల్ నిర్మాణ పనులను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ నాణ్యత, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పనిని పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

## కాళేశ్వరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ శ్రీ ఆది ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, అర్చకులు జిల్లా కలెక్టర్‌కు వేదాశీర్వచనం అందించారు.

## గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**చిన్నారుల కోలాట నృత్యాలు మేక పొట్టేళ్లతో ప్రత్యేక బండి ఏర్పాటు.. ఆకట్టుకున్న వేడుకలు**



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 04 (ప్రజా కలం):గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో సంఘం సభ్యులు, గొర్రెల పెంపకదారులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వేడుకల్లో భాగంగా చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి నిర్వహించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల నృత్యాలు, కోలాట ప్రదర్శనలు వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చాయని కార్యక్రమానికి హాజరైన వారు చిన్నారుల ప్రతిభను అభినందించారు. అదేవిధంగా మేక పొట్టేళ్లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బండి అందరినీ ఆకట్టుకుందని కొనియాడారు గొర్రెలు, మేకల పెంపకాన్ని తమ జీవనాధారంగా చేసుకున్న కుటుంబాలు తమ వృత్తితో ముడిపడిన సంప్రదాయాలను శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ప్రతిబింబించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్రీకృష్ణాష్టమి పండుగ భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పశుపోషణతో అనుబంధం ఉన్న గొల్ల, కురుమల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘ నిర్వాహకులు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా చిన్నారులు, మహిళలు, సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో పట్టణ ప్రాంగణం సందడిగా మారింది. భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలగలిసిన ఈ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అందరి ప్రశంసలు అందుకున్నారు

## నేడు టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర విజయోత్సవ సభ

**– ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా ఖమ్మంలో నేడు యాత్ర**

**– అర్బన్ తహశీల్దారు ఆఫీస్ నుంచి రఘునాథపాలెం వరకూ**

**– జర్నలిస్టులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున తరలాలి: టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపు**

ఖమ్మం సెప్టెంబర్ 04(ప్రజా కలం న్యూస్ )

ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్, హెచ్- 2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం ఖమ్మం నియోజకవర్గంలో ముగుస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో నిర్వహించిన పాదయాత్ర విజయవంతం అయిన నేపథ్యంలో ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్ ఆర్ గార్డెన్ పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభను శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చివరిరోజు పాదయాత్ర షెడ్యూల్ తో పాటు ముగింపు సభను విజయవంతం చేయాల్సిందిగా శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. చివరి రోజు పాదయాత్రలో భాగంగా ముందుగా జడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఉదయం 9 గంటలకు అర్బన్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అక్కడి నుంచి కాల్వవొడ్డు, రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదుగా మయూరిసెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం బస్ డిపో రోడ్డు, రాపర్తి నగర్, కొత్త బస్టాండ్ మీదుగా పాదయాత్ర సాగుతుందని వివరించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఇల్లందు రోడ్ లో ఉన్న రఘునాథపాలెం తహశీల్దార్ కార్యాలయం వరకూ యాత్ర సాగుతుందని పేర్కొన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎస్ఆర్ గార్డెన్ కు చేరుకుని మధ్యాహ్నం 12 గంటల తర్వాత పార్కింగ్ స్థలంలో విజయోత్సవ సభ కొనసాగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు, యూనియన్ రాష్ట్ర , జిల్లా నాయకత్వం హాజరయ్యే సభకు యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఖమ్మంలో ఘనంగా జ్యోత్స్నా మెటర్నిటీ, ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం.**



ఖమ్మం సెప్టెంబర్ 04( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోత్స్నా మెటర్నిటీ, ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పాత సీపీఐ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను మంత్రి పరిశీలించారు. మాతృత్వం, ప్రసూతి వైద్యం, సంతానలేమి సమస్యలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. నగర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, మహిళల ఆరోగ్యం, సంతానలేమి చికిత్సలో ఆధునిక సౌకర్యాలతో సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యంపై పోలీసుల ఉక్కుపాదం.. 6 క్వింటాళ్లు స్వాధీనం




గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని మల్దకల్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఉలిగేపల్లి గ్రామానికి చెందిన యెరుకలి పరుశురాముడు (తండ్రి: అంజనేయులు)పై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. రేషన్ లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, అధిక ధరకు విక్రయించేందుకు పరుశురాముడు తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 5:50 గంటల సమయంలో బ్లూకోల్ట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు తిప్పారెడ్డి (PC-1037), సుధాకర్ (PC-833) ఇంటిని తనిఖీ చేయగా 14 సంచుల్లో నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించారు. దీంతో బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మల్దకల్ పోలీసులు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు.

## మద్యం మత్తులో దాడి.. వ్యక్తి మృతి

**– పాకాలలో ముగ్గురు నిందితుల అరెస్ట్**

పాకాల : మద్యం మత్తులో వ్యక్తిపై దాడి చేసి, అతడి మృతికి కారణమైన ముగ్గురు నిందితులను పాకాల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల మేరకు.. ఆకుల కిరణ్ (33)కు నిఖిల్ (20), మహాసముద్రం రూపేష్ (20), పాకాల నరేష్‌రెడ్డి (24)తో గతంలో పరిచయం ఉంది. ఈ నెల 22న దామలచెరువు వైన్‌షాప్ సమీపంలో కిరణ్‌ను తమ వెంట తీసుకెళ్లిన నిందితులు మామిడి తోటలో మద్యం సేవించారు. అక్కడ గొడవ జరగడంతో కిరణ్‌ను వదిలి వెళ్లిపోయారు. అదే రోజు రాత్రి కుక్కలపల్లి సమీపంలోని మామిడికాయల ర్యాంపు వద్ద నిందితులు మద్యం సేవిస్తుండగా కిరణ్ అక్కడికి వచ్చి తనను పిలవకుండా మద్యం సేవిస్తున్నారంటూ వారితో గొడవపడ్డాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న ముగ్గురు అతడిపై చేతులు, కాళ్లతో దాడి చేసి ర్యాంపుపై నుంచి కిందకు తోసివేశారు. తీవ్రంగా గాయపడిన కిరణ్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. తొలుత హత్యాయత్నం కేసుగా నమోదు చేసిన పోలీసులు, కిరణ్ మృతి చెందడంతో హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టగా, విశ్వసనీయ సమాచారంతో శనివారం ఉదయం 8.30 గంటలకు నేంద్రగుంట ఫ్లైఓవర్ వద్ద ముగ్గురు నిందితులను పాకాల సీఐ టి. చిన్న గోవిందు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు.

## నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య

హైదరాబాద్:గ్రూప్ పరీక్షల శిక్షణలకు కేంద్రంగా వుంటున్న ఆర్టీసీ క్రాస్ రోడ్స్లో విషాదం నెలకొంది. ఒక నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య చేసుకుంది. ఆర్టీసీక్రాస్ రోడ్స్ అపరాజిత హాస్టల్లో నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి యశ్విత విషంతాగి సూసైడ్ చేసుకుంది. ఆదివారం నీట్ పీజీ పరీక్షలు జరగనున్నాయి. అయితే శనివారమే యశ్విత సూసైడ్ చేసుకుంది. కర్నూలు కు చెందిన ఎంబిబిఎస్ విద్యార్థిని మనస్తాపంతో ప్రాణాలు తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. మృతురాలు ఆరు నెలలుగా హైదరాబాద్లో ఉంటూ ‘నీట్ పీజీ’కి ప్రిపేర్ అవుతోంది. పరీక్షలమానసిక ఒత్తిడే కారణమని అనుమానం. కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె యశ్విత.

## మదనపల్లిలో మహిళా దారుణ హత్య

**– భార్యను అతి కిరాతకంగా నరికి చంపిన భర్త**

**– ఇటీవలే బెయిల్ పై వచ్చిన నిందితుడు**

అన్నమయ్య జిల్లా : అన్నమయ్య జిల్లాలో మహిళా దారుణ హత్యకు గురైన సంఘటన మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి వివరాలు.. మదనపల్లి పట్టణం జగన్ కాలనీలో కాపురం ఉంటున్న మధుకర్ రెడ్డి భార్య దండామని(38), నీ భర్త అది కిరాతకంగా నరికి హత్య చేసినారని మృతురాలి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. నిందితుడు గతంలో బెంగళూరు ఏటీఎంలలో చోరీ, బాంబుల కేసుల్లో నిందితుడుగా ఉంటూ జైలు శిక్ష అనుభవించి ఇటీవలే బెయిల్ పై వచ్చాడని సమాచారం.

## దివ్యాంగురాలు రజితను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన ఇడగొట్టి వెంకటి హారిక దంపతులు గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి మూడవ కుమార్తె ఇడగొట్టి రజిత పుట్టుకతోనే దివ్యాంగురాలు కావడంతో తల్లిదండ్రులు కష్టపడి చిన్నారిని పెంచుతున్నారు. దివ్యాంగురాలు రజిత పరిస్థితిని తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంకటాయపల్లి గ్రామంలోని ఆమె ఇంటికి స్వయంగా వెళ్లి రజిత పరిస్థితిని గమనించి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. వెంటనే గంగాధర ఎంపీడీవో తో మాట్లాడి రజితకు వికలాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని ఆదేశించారు.

## రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థ పై నివేదిక

**కీలక సూచనలు చేసిన వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్**

హైదరాబాద్ : రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థపై వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలిసి నివేదిక అందించింది. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక యూనిట్లతో చిన్న నీటిపారుదల వ్యవస్థను తిరిగి ఏర్పాటు చేయాలని కమిషన్ తన నివేదికలో సూచించింది. తెలంగాణ వ్యవసాయ – రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి నేతృత్వంలో సభ్యులు రాములు నాయక్ , రాంరెడ్డి గోపాల్ రెడ్డి , గంగాధర్ , ఎం. భవానీరెడ్డి ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి నివేదిక అందించారు. కమిషన్ సిఫారసులపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. పంటల మార్పిడి, ఉద్యానవన పంటల సాగు పెంపు, ఎఫ్పీవోల ఏర్పాటు వంటి అంశాలపై కమిషన్ దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో చిన్న నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడానికి నివేదికలో కమిషన్ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను కలిపే కమాండ్ ఏరియా ఆధారిత నిర్వహణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించింది. చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటిపారుదల చట్టం రూపొందించాలని, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ సరిహద్దులను తక్షణం గుర్తించి ఆక్రమణలను తొలగించి పరిరక్షించాలని సూచించింది. తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని తెలిపింది. గడిచిన రెండేళ్ల కాలంలో రైతు కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ ప్రతినిధి బృందం వివరించింది. కమిషన్ పనితీరుపై ముఖ్యమంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్



నాగర్‌కర్నూల్సెప్టెంబర్ 04 (ప్రజాకలం):

పట్టణ కేంద్రంలోని రామస్వామి గుడి వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ భక్తిశ్రద్ధలతో ఉట్టి కార్యక్రమంలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్టి కొట్టిన బాలుడికి బహుమతి అందజేయడంతో పాటు, శ్రీకృష్ణ వేషధారణలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జన్మాష్టమి వేడుకలను విజయవంతంగా నిర్వహించిన యాదవ సంఘం నాయకులను చైర్మన్ సన్మానించి, వారి సేవలను అభినందించారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో నాగర్‌కర్నూల్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగి రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ అలివేల రాజేష్ గౌడ్, 21వ వార్డు కౌన్సిలర్ పడిగే శంకర్, కౌన్సిలర్ జె.పీ. చారి, కాంగ్రెస్ నాయకులు సంతోష్, ప్రవీణ్, యాదవ సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పండుగ సాయన్న..

**- విగ్రహ ఏర్పాటుకు నీలం మధు రూ.5 లక్షల విరాళం!..**

పటాన్‌చేరు, సెప్టెంబర్ 4 (ప్రజా కలం) ప్రతినిధి

పేద ప్రజల ఆకలి తీర్చి, అణగారిన వర్గాల కోసం పోరాడిన పండుగ సాయన్న తెలంగాణలో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మెదక్ పార్లమెంట్



కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్న ముదిరాజ్ సమాజం చిరకాల కోరికకు ఆయన అండగా నిలిచారు. చిట్కుల్ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ నాయకులు విగ్రహ ఏర్పాటుపై నీలం మధును కలవగా, వెంటనే రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. అందులో భాగంగా శుక్రవారం రూ.2 లక్షల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని, ముదిరాజ్ సమాజం కోరుతున్న బీసీ--ఏ వర్గీకరణ కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లికార్జున్, సుంకరబోయిన మహేష్, వాకిటి ఆంజనేయులు, ధనంజయ్, తిరుపతయ్య, బాబు, నర్సయ్య, నిరంజన్, నరసింహ, లక్ష్మయ్య, రుద్రయ్య, శంకర్, చెనకేశువులుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## తెలంగాణ విమోచన జైత్రయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**బీజేపీ సీనియర్ నేత చెరుకుపల్లి వెంకటరెడ్డి**

మహేశ్వరం, సెప్టెంబర్ 04 (ప్రజా కలం):

సెప్టెంబర్ 06న బాలాపూర్ చారిత్రాత్మక గణేష్ చౌక్ నుండి చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వరకు జరగనున్న తెలంగాణ విమోచన జైత్రయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు, బడంగ్ పేట మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఆదివారం జరగబోయే ఈ చారిత్రాత్మక ర్యాలీకి బీజేపీ, బీజేవైఎం, బజరంగ్ దళ్, ఏబీవీపీ తో



పాటు బీజేపీ అనుబంధ అన్ని మోర్చాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, అన్ని రంగాల యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మన స్వయం ప్రతిపత్తిని, సంస్కృతిని ఘనంగా చాటుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీ ఆత్మలింగ మహాగణపతి దేవస్థానంలో మొదలైన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 04(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి బాల సరస్వతి నగర్ లో గల శ్రీ ఆత్మ లింగ మహాగణపతి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రాత్రి ధ్వజస్తంభానికి అభిషేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ధ్వజ స్తంభానికి అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను పొందారు. శనివారము ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, మూల మంత్ర హోమం, యంత్ర ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన, ఆలయ దిగ్బ లి, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహా అద్భుతమైనటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు



# 1000 రోజుల పాలనలో సంక్షేమం--అభివృద్ధికి పెద్దపీట

**- కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు**

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



హైదరాబాద్, సెప్టెంబర్ 4 (ప్రజా కలం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండటాన్ని సహించలేక కల్వకుంట్ల కుటుంబం, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీర్ల అయిలయ్య విమర్శించారు. అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తోందని అన్నారు. మార్చి నుంచి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ నల్గొండలో ప్రకటించారని, కేటీఆర్ పాదయాత్ర చేసి ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఆయన పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీఆర్‌ఎస్‌లో హరీష్ రావు ప్రభావం పెరుగుతుండటంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని, పార్టీలో హరీష్ రావు పెత్తనం పెరిగిపోతుండటంతో తన రాజకీయ భవిష్యత్తుపై కేటీఆర్ భయపడుతున్నారని బీర్ల అయిలయ్య అన్నారు. తనను పార్టీ నుంచి హరీష్ రావు బయటకు పంపారని, భవిష్యత్‌లో కేటీఆర్‌ను కూడా బయటకు పంపి పార్టీని తన చేతుల్లోకి తీసుకుంటాడని కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే కేటీఆర్ పాదయాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. పాదయాత్ర చేస్తే పార్టీలో తన ఇమేజ్ పెరిగి తనను నాయకుడిగా గుర్తిస్తారని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేసినా, మోకాళ్ల యాత్ర చేసినా, చివరకు పొర్లు దండాల యాత్ర చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని ఎద్దేవా చేశారు. సరుకు లేని నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజల్లో ఆదరణ లభించదని అన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో పార్టీ ఖాతాలో భారీగా నిధులు ఉన్నాయని, ఆ డబ్బుతో భాజా భజంత్రీలు పెట్టుకుని, పెయిడ్ పింక్ ఆర్టిస్టులతో పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, కానీ ప్రజలను మాత్రం నమ్మించలేరని బీర్ల అయిలయ్య అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారని కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, ముందుగా మీ అయ్య కేసీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రమ్మని చెప్పాలని సూచించారు. ప్రతిపక్ష నేతగా జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌లో ఉంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి కూడా ఆసక్తి చూపడం లేదని, అసెంబ్లీకి రావడానికి చేతకాని కేసీఆర్ బస్సు యాత్ర చేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రైతుల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీర్ల అయిలయ్య అన్నారు. రైతు అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే రైతు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందిస్తూ ఇప్పటి వరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. 32 నెలల లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేశామని, రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ గణాంకాలతోనే స్పష్టమవుతుందని అన్నారు. వరి సాగు, ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా నిలిచిందని బీర్ల అయిలయ్య తెలిపారు. గత యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 13.37 లక్షల మంది రైతులకు రూ.18,929 కోట్లు చెల్లించామని చెప్పారు. గత రెండు సీజన్లలో 1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపడుతుంటే తామే అన్నీ చేశామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు.

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే స్పష్టం చేశారని బీర్ల అయిలయ్య అన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ఈసారి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో నిండలేదని, ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. అయితే కేటీఆర్ నీళ్లపై కూడా రాజకీయాలు మొదలు పెట్టారని, సాగర్ ఎడమకాల్వకు నీళ్లు విడుదల చేయాలని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నీటి లభ్యత, ప్రాజెక్టుల పరిస్థితి, భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఎప్పుడు, ఎలా నీటిని విడుదల చేయాలో ప్రభుత్వానికి పూర్తిగా తెలుసని బీర్ల అయిలయ్య అన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సూచించిందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి తగిన వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే తప్పకుండా సాగునీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంటలు వేసుకుని నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోతే, ఆ పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవాలన్నదే కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడకూడదని అన్నారు. రైతులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని, కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, నీచ రాజకీయాలను తిప్పికొట్టాలని బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, పేదలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీస్సులతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# వైభవంగా కృష్ణుడి కల్యాణం!

**- వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం.. - భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం..**

**- ప్రముఖుల ప్రత్యేక పూజలు.. హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. - భజనలు..అన్నదానంతో సందడి..**





పటాన్‌చెరు, సెప్టెంబర్ 4 (ప్రజా కలం) ప్రతినిధి

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. ఆలయమంతా విద్యుద్దీపాలు, పూలహారాలతో అలంకృతమై కనువిందు చేయగా, స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ కమిటీ, అన్నదాన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో, ధర్మకర్త మెట్టు రమాదేవి, కుమార్ యాదవ్ నేతృత్వంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖులు తరలివచ్చి ఆలయ శోభను మరింత పెంచారు.

తెలంగాణ మాజీ ప్రొటెం చైర్మన్ బి. భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్య నారాయణ, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పటాన్‌చెరు నియోజకవర్గ సమన్వయకర్త వెన్నవరం ఆదర్శ్ రెడ్డి తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. సాయి తేజ, మహేష్, ఐశ్వర్య నేతృత్వం లో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఇట్టే ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రదర్శించిన నృత్య, గాన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

ప్రతిభ చూపిన వారికి నిర్వాహకులు ఘనంగా బహుమతులు అందజేశారు. అటు అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు రుచికరమైన అన్నప్రసాద వితరణ కొనసాగింది. కాజు గురుస్వామి ఆధ్వ ర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను పూర్తిగా ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.

కృష్ణనామ సంకీర్తనలతో ఆలయమంతా మార్మోగిపోయింది. మాజీ కార్పొరేటర్ సప్పన్నదేవ్, సీపీఐ నేత ప్రకాష్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, 112వ డివిజన్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నీలం మధు ముదిరాజ్ సహా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ, అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలకు వన్నె తెచ్చారు. మొత్తంమీద కళ్యాణ మహోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నప్రసాద వితరణతో పటాన్‌చెరు వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణం నభూతో నభవిష్యతి అన్నట్లుగా కృష్ణనామ స్మరణతో మార్మోగి పోయింది. భక్తుల కోలాహలంతో యావత్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది..

## ఎస్ పిటియు జర్నలిజం విద్యార్థుల గురుదక్షిణ పుస్తకావిష్కరణ

కూకట్ పల్లి, సెప్టెంబర్ 04, ప్రజా కలం ప్రతినిధి:

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందిన గురుదక్షిణ కవితా సంకలనం పుస్తకావిష్కరణ సభ శనివారం జరగనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 60 మంది కవులు ఈ కవితా సంకలనంలో భాగస్వాములు అయ్యారు. గురువుల విశిష్టతను తెలియజేస్తూ అద్భుత కవితలను ఆవిష్కరించారు. అంజిబాబు ఫౌండేషన్ సహకారంతో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ బాచుపల్లి క్యాంపస్ లో ఈ పుస్తకావిష్కరణ జరగనుంది. వర్సిటీ వీసీ వెల్దండ నిత్యానందరావు విశిష్ట అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, జర్నలిజం విభాగాధిపతి బిహెచ్ పద్మప్రియ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. కొండూరి కోటిబాబు, నాగుల అంజిబాబు, ఎస్ కళ్యాణ్ దాస్ ఈ కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. పుస్తకావిష్కరణకు ముందు గురుపూజోత్సవం సందర్భంగా జర్నలిజం అధ్యాపకులను విద్యార్థులు సత్కరించనున్నారు.



## మహిళ మెడలోంచి బంగారు గొలుసు చోరీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా కలం : నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మేడలోంచి రెండు తులాల బంగారు గొలుసు ను గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.



పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ స్టేజీ సమీపం లోని రామలింగం బావి వద్ద నుంచి నడుచుకుంటూ వెళ్తున్న కళ్యాణి గ్రామానికి చెందిన సరోజ మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి అపహరించుకెళ్లినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. అనంతరం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డివైడర్ ను ఢీకొని ఆర్టీసీ బస్సు బోల్తా

**- డ్రైవర్ అక్కడికక్కడే మృతి**

**- ప్రయాణికులకు గాయాలు, పరామర్శించిన ఎమ్మెల్యే తోట**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా జుక్కల్ సమీపంలో హైదరాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు శుక్రవారం డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘోర ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు






అక్కడికక్కడే మృతి చెందారు. బస్సులో ప్రయాణిస్తున్న 13 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొంటూ, మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న మంత్రి ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి ఘటనకు గల కారణాలు, ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. బస్సులో ఉన్న 13 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడినప్పటికీ, కొందరికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే ఆర్ఎం నేతృత్వంలో అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని సూచించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేలా సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

## అహ్మదీపూర్‌లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం:04 సెప్టెంబర్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన గజ్వేల్ నియోజకవర్గం లోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో ఈ చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా భీమ చంద్రకళకు రూ.58,000,డప్పు రేఖకు రూ.16,000,బోయిని రాములుకు రూ.17,500,చాడ నారాయణరెడ్డికి రూ.24,000 చొప్పున మొత్తం రూ.1,15,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎక్కువ మందికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతుబంధు,రైతుబీమా,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్,ఆసరా వంటి సంక్షేమ పథకాల ద్వారా గత ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు,హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్,ప్యాక్స్ డైరెక్టర్ చాడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దిన్,ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు ఆగయ్య,సంపత్ రెడ్డి, రామగౌడ్,సంజీవరెడ్డి,కిష్టారెడ్డి, సత్యగౌడ్,స్వామి,సురేష్,కనకయ్యతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# మోడీ, అమిత్ షాలు దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి

**- కామారెడ్డిలో వరదలు వస్తే పలకరించే బాధ్యత కే సీ ఆర్ కు లేదా?**

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**- రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నిరసన**







కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా కలం : ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళిత సామాజిక వర్గానికి చెందిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నడిచిన ప్రాంతాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన ఘటనతో పాటు రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడాన్ని ఆయన ఖండించారు. ఉత్తరాఖండ్?లోని హల్ద్వానీలోని రాంలీల మైదానంలో మల్లికార్జున్ ఖర్గే నడిచిన ప్రాంతాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం ఆయననే గాక యావత్ దళిత సమాజాన్ని అవమానించ డమేనన్నారు. ఈ విషయంలో తక్షణమే మోడీ, అమిత్ షా లు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసిన కేసీఆర్?కు కామారెడ్డిలో వరదలు వస్తే పలకరించే బాధ్యత లేదా ?అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి ఇటీవల రూ.105 కోట్లు మంజూరు చేశారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఇక్కడి నుంచి పోటీ చేసిన కేసీఆర్ ఎక్కడ పోయాడని, దమ్ముంటే కామారెడ్డికి వచ్చి ఓడిపోయాక రాలేకపోయినందుకు, వరదల సమయంలో రాలేనందుకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజల్లోకి రాలేని, ప్రజా సమస్యలపై మాట్లాడలేని కేసీఆర్?కు ప్రతిపక్ష హోదా ఎందుకని, రూ.కోట్ల ప్రజల సొమ్ము తీసుకుని ఫామ్ హౌస్?లో పడుకోవడానికా అని విమర్శించారు. కేసీఆర్ రాజీనామా చేసి ప్రతిపక్ష హోదా నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్?కు కామారెడ్డి ప్రజలు 60వేల ఓట్లు వేశారని తెలిపారు. కేసీఆర్ రాకుండా చెంచా గాళ్లు వస్తున్నారని, పోటీ చేసింది కేసీఆరా, ఈ చెంచాగాళ్లా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ జెండా పట్టుకుని ఇక్కడ జూనియర్లు మాట్లాడవద్దని షబ్బీర్?అలీ హెచ్చరించారు. కామారెడ్డి కరువుపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడాలని, ఫార్మ్ హౌస్?లో కూర్చుని రాజకీయం చేస్తే కుదరదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నిస్తోన్న బీఆర్ఎస్ కు రాష్ట్రంలో అమలయ్యే పథకాలు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల సాయం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే గొప్ప సంకల్పంతో వారికి ఆర్టీసీ బస్సులు అప్పగించామని, పెట్రోల్ బంకులు ఇస్తున్నామని, కామారెడ్డికి కూడా పెట్రోల్ బంక్ మంజూరైందని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాల శిథిలావస్థకు చేరితే కొత్త భవనం మంజూరు కోసం సీఎంను అడిగితే రూ.5 కోట్లు మంజూరు చేశారన్నారు. రెండు మూడు రోజుల్లో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తామని చెప్పారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో వసతుల కల్పనపై ప్రిన్సిపాల్ అడిగారని తెలిపారు. ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నాడని, రూ.150 కోట్ల హామీ ఏమైందని ప్రజలు నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరి రామచంద్రారెడ్డి

బొమ్మలరామారం, సెప్టెంబర్ 04 (ప్రజా కలం)

1000 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్తానని చెప్పి ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ మోసాలపై బిఆర్ఎస్ సమర శంఖం పూరించింది అబద్ధాలు వంచనలతో గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు శుక్రవారం రోజున బొమ్మలరామారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోరుబాట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు 2500/- రూపాయలు, కేసీఆర్ కిట్,కళ్యాణ లక్ష్మీ, విద్యార్థినులకు స్కూటీలు పంపిణీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని అన్నారు 4000 వేల రూపాయల పెన్షన్ ఇస్తానని ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గూదే బాల నరసింహ,మాజీ ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి,బోనం కూర మల్లేష్, బొమ్మలరామారం సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి,వివిధ గ్రామాల సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలరామారం మండల విద్యాధికారి డి.రోజా రాణికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా 8 మందిని ఎంపిక**




బొమ్మలరామారం, సెప్టెంబర్ 04 (ప్రజా కలం)

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని సెప్టెంబర్ ఐదవ తేదీ 2026 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ కేటగిరిలకు జిల్లాలోని 80 మంది ఉపాధ్యాయులను వారి సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా విద్యాధికారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో భాగంగా బొమ్మలరామారం మండలానికి చెందిన 08 మంది ఉపాధ్యాయులు 2026 సంవత్సరానికి గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై బెస్ట్ టీచర్ అవార్డులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అందుకోబోతున్నారని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో బొమ్మలరామారం మండలానికి చెందిన 8 మందికి చోటు దక్కడంతో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

బొమ్మలరామారం మండల విద్యాధికారి డి.రోజా రాణి, టీజీ ఎంఎస్ బొమ్మలరామారం నీల గుప్త, మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి మల్లయ్య, బొమ్మలరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎన్.ఎల్. పద్మావతి దేవి, జలాల్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పి. లక్ష్మమ్మ, బండకాడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బి. కృష్ణమూర్తి,ప్యారారం మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.డి నియంత, కేజీబీవీ బొమ్మలరామారం ఉపాధ్యాయురాలు పి.యాక లక్ష్మి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడంతో పాటు బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి.మండలానికి చెందిన 8 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పలువురు ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.




## దేశానికి విద్యార్థులే వెన్నెముక

**జాతీయ కరాటే పోటీలలో పాల్గొనే విద్యార్థులకు మహాలక్ష్మి రామన్ గౌడ్ అభినందనలు**

హైద్రాబాద్ సెప్టెంబర్ 4(ప్రజాకలం న్యూస్)

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 5,6న జరిగే టైకా ఓపెన్ జాతీయ కరాటే పోటీలకు జివిఆర్ కరాటే అకాడమీకి చెందిన మొత్తం 26 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. వారిలో 14 మంది బాలికలు, 12 మంది బాలురు ఉన్నారు.ఈ పోటీల్లో బ్లాక్ బెల్ట్, కలర్ బెల్ట్ విభాగాల్లో వివిధ వయసుల కేటగిరీలలో విద్యార్థులు పాల్గొనబోతున్నారు.ఈ విషయాన్ని జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అభినందించారు. వారు మాట్లాడుతూ, "దేశానికి విద్యార్థులే వెన్నెముక, విద్యార్థులు ఆటపాటల్లో ప్రావీణ్యం సాధిస్తే వారి బాల్యం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. పిల్లలకు చదువులతో పాటు ఆటలు కూడా అత్యంత అవసరం. నేటి బాలలే రేపటి పౌరులు. ఈరోజుల్లో బాలికలకు ఆత్మరక్షణ విద్య అత్యంత అవసరం.ఇటీవల సమాజంలో జరిగిన సంఘటనలు తిరిగి దేశంలో జరగకూడదు. అందుకే మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్యలు తప్పనిసరిగా నేర్చుకోవాలని చెప్పారు. మన తెలంగాణ రాష్ట్రానికి పతకాలు సాధించి రాష్ట్ర గౌరవాన్ని నిలుపుదామన్నారు.ఈ కార్యక్రమంలో మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ విజిత రెడ్డి,బ్లాక్ బెల్ట్ లు అమృతరెడ్డి, ఘన సంతోషనీరెడ్డి, అవిఙ్ఞ వెంకటరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉచిత వైద్య శిబిరం..**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి చెరుకుపల్లి కాలనీలో వంశీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాపయ్య యాదవ్ నగర్‌లో గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో జోట హెల్త్ కేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిర కార్యక్రమం లో పాల్గొని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గడ్డమీది బాలరాజుకు శుభాకాంక్షల వెల్లువ

కూకట్ పల్లి, సెప్టెంబర్ 04, ప్రజా కలం ప్రతినిధి:

మేడ్చల్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా జగద్గిరిగుట్ట లోని సంస్కృతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీది బాలరాజు ఎంపికయ్యారు.



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయనను జిల్లా కలెక్టర్ సత్కరిస్తారు. 1999లో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బౌరంపేట ఉన్నత పాఠశాలలో విద్యావాలంటర్ గా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంఎస్సి బోటనీ, బిఎడ్ పూర్తి చేశారు. కూకట్ పల్లి లో ఓ ప్రయివేట్ కాలేజీ లో బోటనీ లెక్చరర్ గా పనిచేశారు. అనంతరం బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమ విద్యను అందించాలన్న లక్ష్యంతో జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప, కూన మహాలక్ష్మి నగర్ ప్రాంతం లో సంస్కృతి పాఠశాలను నెలకొల్పాడు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం అధికంగా ఉండే ఈ ప్రాంతం లో వారి పిల్లలకు తక్కువ ఫీజులకే విద్యను అందిస్తున్నాడు. అదే ప్రాంతం లో పలువురు నిరుద్యోగులకు ఉపాధిని కలిపించి ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ద్వారా పిల్లలకు విద్యను అందించడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. అంగన్వాడీ పిల్లలకు ఎప్పటికి అప్పుడు చేయూతనిస్తూ కుర్చీలను, వంట సామాగ్రిని అందజేసేవారు. సామాజిక బాధ్యతగా రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ లలో ప్రతి ఏడాది ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తన సేవా దృక్పధం చాటుకుంటున్నారు. ఈ క్రమంలో 2026 జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం తో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 04, ప్రజా కలం ప్రతినిధి:

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్, ఆల్విన్ కాలనీలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దివ్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం




శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి, శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు, కాలనీ వాసులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

## నోటీసులా..మౌలిక వసతులా?

### కేసీఆర్ నగర్ సమస్యలపై బీఆర్ఎస్ నిరసన..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 4 (ప్రజా కలం) ప్రతినిధి

కొల్లూరు కేసీఆర్ నగర్ దశ--1, 2, 3లో మౌలిక వసతులు కల్పించకుండా ప్రజలకు నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెల్లాపూర్ డివిజన్‌లోని కేసీఆర్ నగర్ దశ--2 ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టారు. నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల ఉపాధికి ఇబ్బంది లేకుండా మా దుకాణాలు మాకే సమస్యను పరిష్కరించాలని కోరారు. పాఠశాల, జూనియర్ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, 200 పడకల ఆసుపత్రి, రైతు బజారు, బస్సు భవనం, స్మశానవాటిక ఏర్పాటు చేయాలని, మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నగర్ సమస్యలను రానున్న శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నీటి బిల్లుల భారాన్ని మాఫీ చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే మరింత ఉధృతంగా పోరాడతామని ఆదర్శ్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, చిరు వ్యాపారులు, యువత పాల్గొన్నారు..





## ఘనంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా కలం :

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో శుక్రవారం ముదిరాజ్ సంఘ సభ్యులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను మండల ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు ప్యాలాల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ... కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 133 జయంతి వేడుకలు ఎల్లారెడ్డిలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్ సామాజిక, రాజకీయ, విద్యా రంగాల్లో ప్రముఖంగా పనిచేసిన నాయకుడని ఆయన రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించా రని తెలిపారు. 1957--1958లో హైదరాబాద్ నగర మొదటి మేయర్‌గా పనిచేశారని అన్నారు. కృష్ణస్వామి ముదిరాజ్ పేద కుటుంబంలో జన్మించి, కష్టపడి విద్యాభ్యాసం చేశారని చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ తరువాత బొంబాయిలో ముద్రణ, ప్రచురణ సాంకేతికతపై శిక్షణ పొంది కొంతకాలం నిజాం ప్రభుత్వ ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ ప్రసాద్ వద్ద ప్రైవేట్ కార్యదర్శిగా, తరువాత ఆడిటర్ జనరల్ కార్యాలయంలో పనిచేసి రచయిత, పాత్రికేయుడిగా ఆయనకు చరిత్ర, జర్నలిజం, ప్రచురణ రంగాలపై గొప్ప ఆసక్తి ఉండేదన్నారు. డెక్కన్ స్టార్' అనే ఆంగ్ల పత్రికలో,. మసావత్', 'న్యూ ఎరా' వంటి ఉర్దూ పత్రికలకు సంపాదకత్వం వహించారు. అదేవిధంగా సియాసత్,రయ్యత్,రహనుమా-ఎ-దక్కన్ 'ఎమ్రోజ్' వంటి పత్రికల్లో వ్యాసాలు రాసి 1925లో స్వంత ముద్రణాలయాన్ని స్థాపించారని తెలిపారు. 1929లో హైదరాబాద్ నగర చరిత్ర, సంస్కృతి, భవనాలు, ప్రముఖ వ్యక్తుల గురించి వివరించే ꣼ఆꣳశీతీఱుꣴ ఎఎవతీఘుఝు' గ్రంథాన్ని ప్రచురించారు ఈ గ్రంథం హైదరాబాద్ చరిత్రకు ముఖ్యమైన దస్తావేజుగా గుర్తించబడిందన్నారు. 1922లో ఆయన ముదిరాజ్ మహాసభను స్థాపించి, సమాజంలో ఐక్యత, విద్య, సామాజిక చైతన్యం పెంపొందించేందు కు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల కృష్ణ ముదిరాజ్, మండల అధ్యక్షులు ప్యాలాల రాములు, పట్టణ అధ్యక్షులు కోర్న నారాయణ, ఉపాధ్యక్షులు నీల సిద్దిరాములు, మర్రి ప్రకాష్, మర్రి బాలకిషన్, జక్కుల సంతోష్, జక్కుల అశోక్, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ సంతోష్, జనముల పోచయ్య, నిజ్జన మహేందర్, కెబి రాజు, గగన్, మర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ కృష్ణాష్ణమి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 ప్రజా కలం : కామారెడ్డి జిల్లావ్యాప్తంగా శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు చిన్నారులను గోపికలు, శ్రీకృష్ణుడు వేషధారణలో తయారు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు గండిమాసానిపేట్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్ణమి వేడుకలు జరిగాయి. గ్రామంలో భక్తి శ్రద్ధలతో చిన్నారులతో గోపికల వేషధారణతో అందరు కలిసి ఉట్టి కొట్టి కోలాటం ఆటలు ఆడుకుంటూ శ్రీ కృష్ణ పటాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అట్కరి చంద్రయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీల పేరుతో మహిళలకు అనేక హామీలు ఇచ్చి

# మహిళలను నిండా ముంచిన రేవంత్ సర్కార్

- కాంగ్రెస్ ఇచ్చిన 'గ్యారెంటీ కార్డు మోసపూరితం
- మోర్తాడ్ వేదికగా వీడియో ఆధారాలతో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కల హామీలను బట్టబయలు చేసిన ఎమ్మెల్యే వేముల
- 2500 స్కీమ్ లో ప్రతి మహిళకు రూ. 82,500 కాంగ్రెస్ బాకీ
- 2000 నుండి 4000 కు పెంచే పెన్షన్ స్కీమ్ లో ప్రతి పింఛన్‌దారులకు రూ. 66,000 కాంగ్రెస్ బాకీ
- బాల్కొండ నియోజకవర్గం లో 5000 మంది మహిళలకు తులం బంగారం' కాంగ్రెస్ బాకీ ?
- ఆడపిల్లలకు 'ఎలక్ట్రిక్ స్కూటీలు' ఏవీ?
- కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను తక్షణమే పునరుద్ధరించాలి..
- వేలాది మంది మహిళలు చేతులెత్తించి తీర్మానం
- విద్యుత్, ఆర్టీసీ బస్సులలో రాయితీల పేరిట కాంగ్రెస్ సర్కార్ మోసం
- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ పక్షపాతం వీడి, ప్రజల సమక్షంలో లక్కీడ్రా తీయాలి
- గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ బాకీ కార్డులతో నిలదీయండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 04:

ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి, అధికారంలోకి వచ్చాక మహిళలు, వృద్ధులు, విద్యార్థులను నిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రామగ్రామాన ప్రజలు నిలదీయాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మోర్తాడ్ మండల కేంద్రంలో నిర్వహించిన భారీ మహిళా సదస్సు మరియు వంటావార్పు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరసనలో భాగంగా మహిళల తో వంటా వార్పు లో పాల్గొన్నారు మరియు మహిళలతో కలిసి ఎమ్మెల్యే వేముల బతుకమ్మ ఆడారు.ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన వాగ్దానాల వీడియో క్లిప్పింగులను సభావేదికపై ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించి, ప్రజల సాక్షిగా పాలకుల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.

గత కాంగ్రెస్, టీడీపీ పాలనలో పింఛన్ల మంజూరు తీరు అత్యంత దయనీయంగా ఉండేదని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. గ్రామంలో ఎవరో ఒకరు మరణిస్తే తప్ప మరొకరికి పింఛన్ రాని దుస్థితి ఉండేదని, ఊరికి కేవలం 50 నుంచి 100 మందికి మాత్రమే నామమాత్రంగా రూ. 200 పింఛన్ ఇచ్చేవారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మానవీయ కోణంలో ఆలోచించి, పింఛను మొత్తాన్ని రూ. 1,000కి, ఆపై రూ. 2,000కి పెంచి గౌరవప్రదమైన జీవనాన్ని అందించారని తెలిపారు. అంతేగాక, దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు మోర్తాడ్ గడ్డపై నుంచే మొట్టమొదటిసారిగా కేసీఆర్ పింఛను మంజూరు చేశారని గుర్తుచేశారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్ల భారాన్ని తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా రూ. 1,00,116 అందించడమే కాకుండా, తాగునీటి కోసం మహిళలు పడుతున్న గోసను తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటి ముంగిటకే నల్లా నీటిని తీసుకొచ్చారని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచుతూ నాణ్యమైన వైద్యాన్ని, ప్రసవానంతరం 16 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్, రూ. 12,000 ఆర్థిక సాయం, న్యూట్రిషన్ కిట్లతో పాటు పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సన్నబియ్యం భోజనాన్ని అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని, ఎల్బీ స్టేడియంలో తొలి సంతకం పెడతామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా ప్రజలను నట్టేట ముంచారని వేముల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఇంటింటికీ తిరిగి ఇచ్చిన గ్యారెంటీ కార్డులను వేదికపై ప్రదర్శిస్తూ ప్రభుత్వం ప్రజలకు పడ్డ బకాయిల లెక్కలను ఎమ్మెల్యే వివరించారు.

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఇప్పటివరకూ గడిచిన సమయానికి లెక్కగడితే ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 82,500 బాకీ పడింది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల పింఛను రూ. 2,000 నుంచి రూ. 4,000కు పెంచుతామని చెప్పి ఎగ్గొట్టారు. పెంచాల్సిన రూ. 2,000 చొప్పున ప్రతి పింఛన్‌దారునికి ప్రభుత్వం సుమారు రూ. 66,000 బకాయి పడింది. అలాగే దివ్యాంగులకు రూ. 6,000 పింఛన్ ఇవ్వకుండా మొండిచేయి చూపారు.

ప్రతి ఇంటికీ రూ. 500కే సిలిండర్ ఇస్తామని చెప్పి, క్షేత్రస్థాయిలో మెజారిటీ ప్రజలకు మొండిచేయి చూపారు. రాయితీ మొత్తం కింద ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సుమారు రూ. 16,500 బాకీ ఉంది. కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మాట తప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి బాల్కొండ నియోజకవర్గంలోనే సుమారు 5,000 మంది ఆడబిడ్డల పెళ్లిళ్లు జరగ్గా, ఒక్కరికీ తులం బంగారం అందలేదు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం పేరుతో కాంగ్రెస్ సర్కార్ ప్రజలను తీవ్ర మోసానికి గురిచేస్తోందని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. 200 యూనిట్ల లోపు వాడకం ఉన్నప్పుడు ఉచితం ఇచ్చి, వేసవిలో వాడకం 200 యూనిట్లు దాటితే టారిఫ్ రేట్లను రెట్టింపు చేసి వేల రూపాయల బిల్లులను బలవంతంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో నిరంతరాయంగా 24 గంటల కరెంట్ లభిస్తే, ప్రస్తుత పాలనలో రోజుకు నాలుగైదు సార్లు కరెంట్ కోతలు విధించడం శోచనీయమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి, ఆర్టీసీ బస్సు సర్వీసులను సగానికి తగ్గించారని, పల్లెల్లో రద్దీ పెంచి పురుషులపై చార్జీలను రెట్టింపు చేసి కుటుంబాలపైనే అంతిమ భారం మోపుతున్నారని విమర్శించారు.

ఎన్నికల సమయంలో రాష్ట్ర బడ్జెట్, అప్పుల స్థితిగతులపై అవగాహన ఉందని వీడియోల్లో స్వయంగా చెప్పిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు.. ఇప్పుడు అధికారం చేపట్టాక కేసీఆర్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ గారు చేసిన అప్పులతో కాళేశ్వరం, మిషన్ భగీరథ, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన స్వల్ప కాలంలోనే సుమారు రూ. 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్క రోడ్డు గుంత పూడ్చలేదని, ఒక్క చెరువు తవ్వలేదని ఎద్దేవా చేశారు. ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ యువతను నమ్మించి, మూడేళ్లలో కేవలం 17 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యమిస్తూ అధికారులు ఏకపక్షంగా జాబితాలు రూపొందిస్తున్నారని ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మోర్తాడ్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రూపాయి లంచం లేకుండా పేదలకు తాళాలు అందజేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం కేటాయించే ఇందిరమ్మ ఇళ్లను పారదర్శకంగా ప్రజలందరి సమక్షంలో 'లక్కీ డ్రా' ద్వారా మాత్రమే అర్హులైన పేదలకు అందించాలని, లేనిపక్షంలో ఊరుకోబోమని హెచ్చరించారు.

మహిళా సదస్సులో ఏకగ్రీవ తీర్మానాలు -- ప్రభుత్వానికి డిమాండ్లు:

సభకు వేలాదిగా తరలివచ్చిన మహిళల ఆమోదంతో చేతులెత్తించి ప్రభుత్వానికి పలు కీలక డిమాండ్లను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విడుదల చేశారు

1. పేద బాలింతలకు ఆసరాగా నిలిచే కేసీఆర్ కిట్, పోషకాహార కిట్లను తక్షణమే పునరుద్ధరించాలి.
2. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 చొప్పున పేరుకుపోయిన రూ. 82,500 బకాయిలను వెంటనే జమ చేసి, వచ్చే నెల నుంచి క్రమం తప్పకుండా చెల్లించాలి.
3. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు పింఛను పెంపు బకాయి రూ. 66,000 తక్షణమే చెల్లించి, నెలకు రూ. 4,000 పింఛన్ అందించాలి. అర్హులైన 57 ఏళ్లు నిండిన వారికి, కొత్త కోడళ్లకు, కొత్తగా పీఎఫ్ పొందుతున్న బీడీ కార్మికులకు నూతన పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి.
4. కళ్యాణలక్ష్మి కింద పెళ్లిళ్లు చేసుకున్న ఆడబిడ్డలందరికీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన తులం బంగారాన్ని వెంటనే పంపిణీ చేయాలి. 5. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన నిరుపేదలందరికీ రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని పూర్తిస్థాయిలో అందించాలి; స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

ఈ డిమాండ్ల తీర్మాన పత్రాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపుతున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను బాకీ కార్డులతో నిలదీసి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.తదనంతరం మహిళలతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో వేలాది గా మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు.. అలాగే నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మల్కాజిగిరి శ్రీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు శివ యాదవ్ నాయకత్వంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బి–బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సుమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ ప్రేమ, జ్ఞానం,గీతా సందేశంతో మానవాళికి కర్తవ్యబోధను చాటిన గోకులనందనుడు శ్రీకృష్ణుడి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ్ సంఘం సభ్యులు రోజా రమణి యాదవ్, నరసింహ యాదవ్, శ్రీలత యాదవ్,శివం యాదవ్,బ్రహ్మయ్య చౌదరి,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్,లక్ష్మణ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంత్ నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరిన ఉపేందర్ రెడ్డి

మల్కాజిగిరి సెప్టెంబర్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజానాయకుడు మైనంపల్లి హనుమంత్ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసంతో నేరేడ్‌మెట్ తాజా మాజీ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి భర్త కొత్తపల్లి ఉపేందర్



రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మైనంపల్లి హనుమంత్ పదవులతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడంతో పాటు కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా ఆదరించే ఆయన నాయకత్వం తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు.మాటలకే పరిమితం కాకుండా చేతలతో ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తున్న మైనంపల్లి హనుమంత్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నేరేడ్‌మెట్‌లో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం,కార్యకర్తలకు అండగా నిలవడం, ప్రజలకు అందుబాటులో ఉండటమే మైనంపల్లి హనుమంత్ నాయకత్వ ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం,ప్రజల కోసం నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

## కృష్ణాష్టమిలో ఆదిత్యరెడ్డి సందడి

### రాధాయాత్రలు, వేడుకల్లో పాల్గొని భక్తులతో మమేకం..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 4 (ప్రజా కలం) ప్రతినిధి

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలో భక్తి సందడి నెలకొంది. పలు ప్రాంతాల్లో నిర్వహించిన రాధాయాత్రలు, జన్మాష్టమి వేడుకల్లో తెలంగాణ యువజన



ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి పాల్గొని భక్తులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పటాన్‌చెరు ప్రజలందరికీ ఆనందాన్ని, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ధర్మసంస్థాపన కోసం శ్రీకృష్ణుడు అందించిన సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రజలపై నందగోపాలుడి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు అంతకుముందు గోకుల్‌నగర్‌లో జలగరి దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాధాయాత్రలో ఆదిత్యరెడ్డి పాల్గొని భక్తులతో కలిసి కృష్ణనామస్మరణ చేశారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. తర్వాత శాంతినగర్‌లో బాల వినాయక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు హాజరై భక్తులతో ఆనందోత్సాహాలు పంచుకున్నారు. ఆదిత్యరెడ్డి వరుసగా జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడంతో పటాన్‌చెరులో కృష్ణభక్తి మరింత ఉట్టిపడింది..

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి,సెప్టెంబర్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మల్కాజిగిరి నియోజకవర్గంలో శుక్రవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.పలు ప్రాంతాల్లో సదస్సులు, వంటా వార్పు కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధులు,వికలాంగులు, మహిళలు,విద్యార్థులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

చంద్రగిరి కాలనీలో నిరసన మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో సూర్యోదయ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే



మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ మేకల సునీత,రాము యాదవ్,బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి,జేఏసీ వెంకన్న,జీకే హనుమంతరావు, ప్రభాకర్ గౌడ్,వీరేశం యాదవ్,చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,చంద్ర మౌళి,భాగ్యనంద రావు, సాయి గౌడ్,ఫరీద్, చందు, హేమంత్ పటేల్, బాలకృష్ణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## విద్యా దోపిడీని అరికట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

మల్కాజిగిరి,సెప్టెంబర్04(ప్రజా కలం ప్రతినిధి): విద్యను వ్యాపార వస్తువుగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న విధానాలను అరికట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ మెడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, అధ్యాపకుల కొరతను పరిష్కరించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మల్కాజిగిరిలో షిఫ్ట్ విధానంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలకు ప్రత్యేక భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, అనధికారిక వసూళ్లను నియంత్రించాలని అన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ప్రజా ఉద్యమాలు చేపడతామని కార్తీక్ తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్, డీసీ కమిటీ సభ్యుడు మాథ్యూ పాల్గొన్నారు.




నూతన కమిటీ: అధ్యక్షుడిగా అనిరుధ్, కార్యదర్శిగా యశ్వంత్, సహాయ కార్యదర్శులుగా శ్రావ్య, యశ్వంత్, ఉపాధ్యక్షులుగా శివ, సాత్విక్ ఎన్నికయ్యారు. 16 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.

# మహేశ్వరంలో దద్దరిల్లిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు

- మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు
- కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తాం
- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ కుట్రలు
- మన్ సాన్ పల్లి చౌరస్తా నుండి మహేశ్వరంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ
- మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టేలా మల్లేష్ యాదవ్

మహేశ్వరం, సెప్టెంబర్ 04, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మన్ సాన్ పల్లి చౌరస్తా నుండి మహేశ్వరంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టేలా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు 1000 రోజులు ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా విజయ వారోత్సవాలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కూడా ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు , రాజీవ్ ఆరోగ్యశ్రీ , చేయూత పెన్షన్లు, రైతు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ యువ వికాసం, మహిళా సంఘాలకు మద్దతు లాంటి పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నదని అన్నారు. బిఆర్ఎస్ గత పదేళ్ల పాలనలో రేషన్ కార్డ్స్, డబుల్ బెడ్రూం, రైతు రుణమాఫీ, దళితుడే సీఎం , ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, దళిత బంధు, రైతు బంధు, కాళేశ్వరం పథకాల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి ప్రజాధనాన్ని కోట్లకు, కోట్లకు స్వాహా చేశారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే , ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు చేస్తున్న వంటవార్పు కార్యక్రమం అదొక బోగస్ కార్యక్రమం అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, తప్పుడు ప్రచారాలు మనకపోతే



ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం 1000 రోజుల ప్రజాపాలన విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి జనరల్ సెక్రటరీ నందిగామ నర్సింహా, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరం సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్, శివగంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చిన్నతుప్ర సర్పంచ్ రాజు గొల్లురి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాకి ఈశ్వర్, ఏర్పుల శ్రీశైలం, పాండు నాయక్, మోహన్ నాయక్,పుట్లగారి చందు, బుడుగు రాఘవేందర్, కుమార్ యాదవ్, ఎర్ర యాదగిరి, ఏర్పుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్‌ను కించపరిస్తే సహించేది లేదు

## - రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 04.

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచేలా 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తూ, సోషల్ మీడియా వేదికగా ఆయనపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు డిమాండ్ చేశారు.

శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో పుస్తకంపై నిరసన వ్యక్తం చేస్తూ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ దేశ ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని కల్పించిన మహనీయుడని, సామాజిక న్యాయం కోసం



జీవితాంతం పోరాడిన ప్రపంచ మేధావి అని అన్నారు. ఆయన చరిత్రను వక్రీకరించేలా పుస్తకాలు రాయ డం, అసత్య ప్రచారం చేయడం సరికా దన్నారు. హమారా ప్రసాద్ వ్యాఖ్యలు, పుస్తకంలోని అంశాలపై ప్రభుత్వం, పోలీసులు సమగ్ర విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయ స్ఫూర్తిని అవమానించడమేనని అన్నారు.

అంబేడ్కర్ ఆశయాలైన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సొక్కం స్వామి, శ్రీనివాస్, భాస్కర్, నాగరాజు, నవీన్, భానుప్రసాద్, దేవరాజ్, చాణక్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# బస్సు ఢీకొని మహిళ మృతి

**- న్యాయం మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ గేటు వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన**
**- బాధిత కుటుంబానికి అండగా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు**
**- పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల ఆరోపణలు**




మహేశ్వరం, సెప్టెంబర్ 04, (ప్రజా కలం)

మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ బస్సు ఢీకోని తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పరిధిలో విషాదం నింపింది. నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యాలత (వాణి) మృతి చెందడంతో ఆమె ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయారు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఖానాపూర్‌కు చెందిన భాగ్యాలత (వాణి) భర్త సురేందర్ సాగర. ఇంజాపూర్--ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నివాసం ఉంటున్న భాగ్యాలత గురువారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో హస్తినాపురం చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్‌కు చెందిన బస్సు ఢీకొట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను కామినేని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. పరిస్థితి విషమించడంతో రాత్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు.

భాగ్యాలత మృతితో ఆమె ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోయారు. కుటుంబం ఆర్థికంగా నిరుపేద పరిస్థితుల్లో ఉండటంతో ప్రభుత్వం, సంబంధిత పాఠశాల యాజమాన్యం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాల వద్ద ధర్నాకు పిలుపు

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ రాచులూరు గేట్--లేమూర్ రోడ్డులోని మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ వద్ద ధర్నా నిర్వహింస్తున్నట్లు సాగర సంఘం నాయకులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని సాగర సంఘం, గ్రామ సంఘాల నాయకులు, బంధువులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ధర్నా నిర్వహించారు.

పోలీసుల తీరుపై కుటుంబ సభ్యుల ఆరోపణలు

ఈ ఘటనలో బాధిత కుటుంబానికి మద్దతుగా స్థానిక ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నిలిచారు. ఇదిలా ఉండగా, మాంచెస్టర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి మద్దతుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబానికి తగిన న్యాయం, ఆర్థిక సహాయం అందించాలని సాగర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే పోలీసుల వైఖరి, పాఠశాల యాజమాన్యంపై వచ్చిన ఆరోపణలపై అధికారికంగా స్పందన రావాల్సి ఉంది.

# గజ్వేల్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం




గజ్వేల్:04సెప్టెంబర్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన రూ. 180 కోట్ల నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి అభివృద్ధిని అడ్డుకుందని ఆరోపించారు.

ఆ నిధులను తిరిగి మంజూరు చేయించి కాంగ్రెస్ నాయకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రింగ్‌రోడ్డు, రైల్వే సౌకర్యం, ఆధునిక బస్టాండ్లు, డబుల్ రోడ్లు, తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో చేపట్టినట్లు తెలిపారు. గజ్వేల్--ప్రజ్ఞాపూర్, తూప్రాన్‌లను మున్సిపాలిటీలుగా మార్చిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులతో ఎక్కడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని వంటేరు ప్రతాప్‌రెడ్డి సవాల్ చేశారు. అభివృద్ధిపై చర్చకు రాకపోతే ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ బాధితులకు న్యాయం జరగాలి

**- ఇంటింటి తిరిగి మల్లన్న సాగర్ లో**
**బాధితుల దగ్గరకి వెళ్లి సమస్యలు తెలుసుకున్న నీరుడి స్వామి**
**- తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి**



గజ్వేల్, సెప్టెంబర్ 4 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీరుడి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో ముంపు గ్రామాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ఇంటింటికీ తిరిగి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నీరుడి స్వామి, తెలంగాణ జన సమితి యువజన విభాగం అధ్యక్షుడు కీసర స్వామి మాట్లాడుతూ వేములగట్టు, పల్లెపాడు, కిష్టాపూర్, ఎర్రవెల్లి తదితర ముంపు గ్రామాల ప్రజలు ఇప్పటికీ పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం బాధితుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రాజెక్టు కారణంగా జీవనోపాధి కోల్పోయిన పలువురు ప్రస్తుతం రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారని, పని దొరకని రోజుల్లో కుటుంబ పోషణ కూడా కష్టంగా మారుతోందని బాధితులు తమతో ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం బాధితులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ముంపు గ్రామాల రైతులపై గత ప్రభుత్వం నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని, బాధితులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా పరిహారం లేదా ఇతర ప్రయోజనాలు అందని బాధితులు ఉన్నారని, ప్రభుత్వం సమగ్ర విచారణ నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. మల్లన్న సాగర్ బాధితుల కన్నీటి గాథలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని నీరుడి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం కనకయ్య, నాన్నం గిరి, ముంపు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




